ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 27, సెప్టెంబర్ 2024 16 పేజీలు



# చివరి ఆయకట్టు వరకు.. సాగునీరు అందిస్తాం

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

8వ పేజీలో...

# దు:ఖంలో.. పత్తి రైతు





## నల్లబారిన పత్తి చేలు

- ఆరంభంలో వర్షం లేక
- ఆ తరువాత అధిక వర్షంతో ఆగమాగం
- దంచికొట్టిన వానలకు దెబ్బతిన్న తెల్లబంగారం
- పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం
- ఎకరాలకు నాలుగు క్వింటాళ్ల పత్తి రాని పరిస్థితి
- పెట్టుబడులు రాని దుస్థితి..
- ఆందోళనలో పత్తి రైతులు

**ఆరుగాలం కష్టించే రైతులు అడగడుగునా కష్టాల పాలవుతున్నారు. ఓ పక్క అతివృష్టి, మరో పక్క అనావృష్టితో అతలాకుతలం అవుతున్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు పత్తి రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. పత్తిపంట పూర్తిగా దెబ్బతిన్నది. చేలల్లో నీరు నిలిచి పూత, కాయలు రాలిపోవడంతో పాటు మొక్కలు మురిగిపోయాయి. కొన్ని చోట్ల పత్తి పంట ఏపుగా ఎదిగినా బెల్లం తెగులు, ఎర్రబొమ్మిడి సోకడంతో పత్తి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.**

ప్రభాతవార్త - కొత్తగూడెం ప్రతినిధి

జిల్లాలో కురిసిన వానలు పత్తి రైతులను దెబ్బతీశాయి. వానాకాలం సీజన్ ఆరంభంలో వర్షాభావం, ఆ తరువాత ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు అన్న దాతలను తెల్లబోయేలా చేసింది. ఏపుగా ఎదిగి ఊపుమీద ఉన్న పత్తి పంట కురిసిన వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నది. చేలల్లో నీరు నిలిచి పత్తి కాయలు రాలిపోవడమే కాకుండా



2వ పేజీలో...



9 లో..

# చివరి మజిలీ.. చేరేదెలా!

## వరద దాటికి ధ్వంసమైన స్మశాన వాటిక ప్రాంతాలు

ఖమ్మం,సెప్టెబర్ 26, ప్రభాతవార్త: ఖమ్మం నగరంలో కాల్వఒడ్డు హిందూ స్మశాన వాటిక ఇటీవల కురిసిన ఆకాల తుఫాన్‌కు మున్నేరు వరద ఉధృతి పెరిగి, స్మశాన వాటిక పూర్తిగా మునిగిపోయింది. దీంతో స్మశాన వాటికలోని స్నానఘట్టాల వద్ద ఉన్న కుళాయిలు ధ్వంసం అయ్యాయి. నీటి కొరత తీవ్రతరమైంది.అంత్యక్రియలు జరిపే చోటు నేలమట్టమైంది. పిండాలు పెట్టె, కర్మలు చేసే మెట్ల వద్ద ఇనుపపందిరి కూలిపోయింది. స్మశాన వాటికకు ఉన్న ఇరువైపులా ప్రహరీలు కూలిపోయాయి. దీంతో చివరి మజిలీ సాగేదెలానని ఖమ్మం ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ప్రభుత్వ ధాన్యానికే కన్నం వేసిన ఎస్‌ఏఆర్ రైస్ మిల్!



## రూ.81.60 కోట్ల అవినీతి భాగోతం బట్టబయలు

- ఎస్‌ఏఆర్ రైస్ మిల్లుపై పౌరసరఫరాల, ఈడీ, ఎన్ఫోర్స్‌మెంట్ శాఖ అధికారుల దాడి
- 25వేల మెట్రిక్ టన్నుల లేవి ధాన్యం పక్కదారి పట్టినట్లు పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీలత గుర్తింపు
- రైస్ మిల్ యజమాని రమాజ్యోతిపై ఫిర్యాదు చేసిన అధికారులు
- యాజమాన్యంపై కేసు నమోదు

కొణిజర్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ప్రభుత్వ ధాన్యానికే కన్నం వేసిన ఓ రైస్‌మిల్ భాగోతం బట్టబయలైన ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని లాలాపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్‌ఏఆర్ రైస్ మిల్లులో బుధవారం అర్ధరాత్రి పౌరసరఫరాల శాఖ ఈడీ ఎన్ఫోర్స్ మెంట్ తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పౌరసరఫరాల శాఖ డీఎం

2వ పేజీలో...

# భూమి కోసం, భుక్తికోసం రైతాంగ సాయుధ పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ



వివరాలు లోపలి పేజీల్లో...

## దు:ఖంలో పత్తి రైతు...!

**(మొదటి పేజీ తరువాయి..)**

పత్తి మొక్కలు కూడా నిలువునా మురిగిపోయాయి. ప్రస్తుతం పూత, పత్తి కాయలతో కళకళలాడాల్సిన చేలు జిల్లాలో ఎక్కడా చూసిన నీట మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటను కాపాడుకునేందుకు ఆరంభం నుంచి అష్టకష్టాలు ఆపై పురుగుల భాదతో తీవ్ర నష్టాలు పాలు చేశాయని రైతులు వాపోతున్నారు. ఈ సారి జిల్లాలో పత్తిసాగు గత ఏడాదితో పోలిస్తే తగ్గింది. అయితే సాగు చేసిన రైతులను వానలు నిండా ముంచాయి.

పత్తిసాగు చేసిన రైతుల ఆశలపై అధిక వర్షం నీళ్ల చల్లింది. ఈ సారి మొదటి నుంచి సరిపడా వర్షాలు కురియక విత్తనాలు ఆలస్యంగా విత్తారు. మొక్కలు ఏపుగా పెరిగి పూత, కాయ దశలో కురిసిన వానలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో పత్తి రైతు ఆశతో పత్తి సాగు చేయగా కాలం కలిసి రాకపోవడంతో సగానికి సగం కూడా దిగబడులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పత్తి పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సమర్పించినన నివేదికలు నామమాత్రంగానినే ఉన్నాయి. పత్తి సాగుకు అన్ని రకాలుగా అనుకూలిస్తే ఎకరాకు 12 నుంచి 20క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేది. ఈ సారి ఎకరాక రెండు, మూడు క్వింటాళ్లు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఎకరాకు రూ.35వేల వరకు పెట్టుబడులు పెట్టారు. దిగుబడి రెండు, మూడు క్వింటాళ్లు వస్తే కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

**అధిక వర్షాలకు తోడు, తెగులు...**

అధిక వర్షానికి తోడు భూముల్లో పోషకాల లోపం మొక్కలను సరిగ్గా నీరు అందక పోతే పత్తి మొక్కలుక ఎర్రబొమ్మిడి సోకుతుంది. ఎర్రనేల భూములను పత్తికి అయితే ఇది వేగంగా వ్యాపిస్తుంది. పంట ఏపుగా ఎదిగినా మొక్కలు ఎర్రబారిపోవడం, పూత, కాయలు రాలిపోవడం దీని లక్షణం. ప్రస్తుతం జిల్లాలో వేల ఎకరాల్లో పత్తి పంటకు ఎర్ర తెగులు సోకింది. ఎన్నడు లేని విధంగా పత్తికి పూత, కాయలు రాలిపోతూ మొక్క చనిపోతుండటంతో రైతులకు దిక్కుతోచక దిగాలు చెందుతున్నారు.

**పెట్టుబడులు రాని పరిస్థితి...**

పత్తి విత్తనాలు నాటే దశ నుంచి ఈ ఏడాది రైతులకు కష్టాలు మొదలయ్యాయి. మొదట్లో వరణుడు ముఖం చాటేశాడు. వర్షభావంతో విత్తిన విత్తనాలు భూమిలోనే కలిసిపోయాయి. రెండో సారి కొని చోట్ల మళ్లీ విత్తనాలు విత్తారు. ఎరువులు, పురుగుల మందులు, కలుపుతీతలకు భారీగా పెట్టుబడులు పెట్టారు. తీరా పంట చేతికొస్తున్న దశలో భారీ వర్షాలు దెబ్బతీశాయి. నెల రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వరా లు నష్టాల పాలు చేశాయి. వర్షంతో దెబ్బతో పాటు, బెల్లం తెగులు సోకడంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఎకరానికి మూడు, నాలుగు క్వింటాళ్ల పత్తి చేతికందే పరిస్థితి లేదని వాపోతున్నారు.




## ప్రభుత్వ ధాన్యానికే కన్నం వేసిన ఎస్ఏఆర్ రైస్ మిల్!

**(మొదటి పేజీ తరువాయి..)**

శ్రీలత తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గత 2022-23 రబీ, 2023-24 ఖరీఫ్ పంటలకు సంబంధించిన పౌరసరఫరాల శాఖ లెవీ ధాన్యం లెక్కలు చూడగా 26వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.81.60 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఈ అవినీతి విషయమై పౌరసరఫరాల శాఖ అధికారులు ఎస్ఏఆర్ రైస్ మిల్లు యజమాని రమాజ్యోతిపై కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్సై జి స్వరాజ్ రైస్‌మిల్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సదరు మిల్లు యాజమాన్యం ప్రభుత్వ ధాన్యానికే కన్నం వేయడమే కాక, అంతా ఏమీ తెలియనట్లు, సరైన తూకం రాలేదని బుకాయిస్తూ నిర్లక్ష్య సమాధానం ఇచ్చారని తెలిపారు. ఏది ఏమైనా పౌరసరఫరాల శాఖ ప్రతి ఏటా రైస్ మిల్లులపై క్రమం తప్పకుండా తనిఖీలు చేసినట్లయితే ఇంత పెద్ద అవినీతి జరిగేది కాదని ప్రజలు విమర్శిస్తున్నారు.

# అజ్ఞానాన్ని పారదోలే ఏకైక ఆయుధం విద్య





**పద్మశ్రీ పురస్కార గ్రహీత గరికపాటి**

**ఎస్‌బిఐటిలో ఘనంగా ఓరియన్టేషన్ ప్రోగ్రాం**

**ఆలోచింపచేసిన గరికపాటి సలహాలు సూచనలు**

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):**

గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరచుకోవాలి పద్మశ్రీ పురస్కారగ్రహీత, మహసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. గురువారం స్థానిక యస్‌బిఐటి కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ఠ అతిధిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు, గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2రోజులు డిజిటల్ ఉపవాసం, అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విద్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. విద్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యస్‌బిఐటిలో ఉన్నతమైన విద్యాప్రమాణాలు పాటించటంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో నిర్విరామంగా కృషి చేస్తున్నామని ఇటీవల కళాశాల పొందిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ మరియు యుజిసి అటానమస్ హోదా దీనికి నిదర్శనం అని ఈ విద్యాసంవత్సరంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 100శాతం అడ్మిషన్లు కలిగిన కళాశాలగా నిలవటం ఎంతో గర్వనీయమని ఇది మా కళాశాలపై బాధ్యతన పెంచిందని, తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు తాము సాయ శక్తుల కృషి చేస్తామని వెల్లడించారు. మన దేశంలో ఏటా 15లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణ కార్యక్రమాలను ఇంటర్న్‌షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వారా బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్‌మెంట్స్ ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి విశ్లేషించారు. విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విప్లవమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ మొదలగు రంగాలలో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యాలను పెంచుకోవటంలో దృఢ సంకల్పం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్‌బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె,రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు, హెచ్ఒడిలు డా.కె.స్వర్తి, డా.చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌కు స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థి ఎంపిక

**విశ్వ కార్తీక్‌ను అభినందించిన స్కూల్ కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య**

**ఖమ్మం,విద్యావిభాగం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థి విశ్వ కార్తిక్ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెలలో 3,4తేదీలలో భువనగిరిలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి రోలర్ స్కేటింగ్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికయ్యాడు. ఈనెల 22వ తేదిన సర్దార్ పటేల్ స్టేడియంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రోలర్ స్కేటింగ్ జిల్లా స్థాయి పోటీలలో విశ్వకార్తిక్ మూడు బంగారు పతకాలను సాధించాడు. రోడ్డు స్కేటింగ్ పోటీలలో వన్ లాప్ స్కేటింగ్ పోటీలల, 5లాప్స్ స్కేటింగ్ కాంపిటేషన్‌లో వరుసగా మూడు బంగారు పతకాలను సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపచేశాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థి విశ్వకార్తిక్‌ను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య గురువారం ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులను చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక,సైన్స్,ఎక్స్పో, పచ్చదనం పరిశుభ్రత, పర్వదినాల నిర్వహణ, మహనీయుల,జాతీయ పర్వదినాల నిర్వహణ, ఒలంపియాడ్ పోటీలలో ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ కార్తిక్ అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జీ.వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.జమలారెడ్డిలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.



అనంతరం వారు మాట్లాడుతూ .. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత అని అన్నారు. తొలి ఉద్యమకారిణిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసిందని, నిజాం పాటన అంతమొందించేందుకు ఎర్రజెండా పట్టుకుని గర్జించిందని కొనియాడారు. కార్యక్రమంలో పర్యవేక్షకుడు బీ.రవీంద్రబాబు, సీనియర్ సహాయకులు జే.రఘుకుమార్, సిబ్బంది జే.శ్రీనివాస్, బీ.వంశీకృష్ణ, డీ.మాధవి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామపంచాయతీ కంప్యూటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రాయురాలు వీరవనిత ఐలమ్మ

**- జిల్లా యస్సీసెల్ అధ్యక్షుడు దుంపటి నగేష్**

**రఘునాథపాలెం సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ ఆదర్శ ప్రాయురాలు అని జిల్లా యస్సీ సెల్ అధ్యక్షుడు దుంపటి నగేష్ అన్నారు. రఘునాథపాలెం మండలం పాపటిపల్లి గ్రామానికి చెందిన యల్‌డియం కో ఆర్డినేటర్ నగేష్ ఆధ్వర్యంలో గురువారం ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. తొలితరం తెలంగాణ సాయుధపోరాట యోదురాలు అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని ఆకాక్షించారు. మహిళా శక్తి సామర్థ్యాలను ఆమె పోరాడిన సందర్భాల్లో వీర వనితగా స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. జిల్లా యస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కె. శ్రీలక్ష్మీ మాట్లాడుతూ సమసమాజస్థాపన కోసం ఆమె చూపిన మార్గాల్లో నడవాలని కుల,మత, ప్రాంత, వర్గ భేదాలను తొలగించి పోరాడలన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*మధిర సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాసరావు (బుజ్జి) ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఎయమ్‌సి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి సంఘం నాయకులతో పాటు ముఖ్య అతిథులుగా హాజరైన తాహశీల్దార్ రాళ్లబండి రాంబాబు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోక లతజయకర్‌లతో, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనాడు రజాకార్లు తెలంగాణలో పేద ప్రజలు, మహిళలపై అఘయిత్యాలు, ఆగడాలు, చూసి భరించలేక కారం పట్టుకుని, రోకలిబండ చేతబట్టి తిరుగుబాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేసి, రజాకార్లను ఉరికించినటువంటి, తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తిని మనం భావితరాలకు చెప్పాలని వారి త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన పోరులో ఆమె కీలక పాత్ర పోషించారని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో, ధైర్య సాహసాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్, బిట్రా ఉద్దండయ్య, మునుగోటి వెంకటేశ్వర్లు, ఎర్రగుంట రమేష్, రజక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల సత్యనారాయణ, మధిర మండల రజక సంఘం అధ్యక్షుడు అల్లూరి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు దేవిడ్, వంగవీటి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వరరావు, మాజీ ఆత్మ ఛైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు

*వైరా, సెప్టెంబర్26,ప్రభాతవార్త:*

స్థానిక పట్టణంలో హనుమాన్ బజార్ నందు గల శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వచ్చే నెల 3 గురువారం నుండి 12 శనివారం వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక అలంకారములతో కమిటీ వారి అధ్యక్షతన ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ బొడ్డుపల్లి వాసుదేవశాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడునని ఆలయ కమిటీ చైరమన్ బండారు తిరుపతిరావు తెలియజేశారు. గురువారం ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా కరపత్రం విడుదల చేశారు. ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకు అమ్మవారి పంచామృతాభిషేకం, ఉదయం 9గంటలకు అమ్మవారి దివ్య దర్శనం, సాయంత్రం 6.30 గంటలకు అమ్మవారికి పూజా కార్యక్రమాలు ప్రతిరోజు రాత్రి బతుకమ్మ ఆటపాటలు నిర్వహించబడతాయని, పాల్గొన్న మహిళలకు అమ్మవారు ధరించిన చీరలు డ్రాలో గెలుపొందిన వారికి ఇవ్వబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బండారు తిరుపతిరావు, అర్చకులు బొడ్డుపల్లి వాసుదేవశాస్త్రి, రంగుబట్ల రాజశేఖర్‌శాస్త్రి, ఒర్సు శ్రీను, దుర్గ, వేముల కోటేశ్వరరావు, రాములు, బాలయ్య, ఆంజనేయులు, పల్లపు కొండలు, దేవుళ్ళ కృష్ణ, నారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోషణ మహోత్సవం

*కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని కల్లూరు మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డు కల్లూరు నందు ఈ రోజు ఉదయం గం. 11.00లకు నిర్వహించే పోషణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరవుతున్నట్లు కల్లూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ తెలిపారు. కావున అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

## వరద బాధితులకు క్రైస్తవుల చేయూత



*కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి వివారణ పరిధిలోని పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, వెంకటాపురం గ్రామాల ఆర్‌సిఎం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రూ. 53 వేల విలువ చేసే నగదు, బియ్యం, కొత్త చీరలు, దుప్పట్లు, డ్రస్సులు, పెద్దకోరుకొండి వివారణ క్రైస్తవులు, మత గురువులు స్టీఫెన్‌తో పాటు మరియు దళ సభ్యులు, క్రైస్తవులు, సంఘ పెద్దలు, ఖమ్మం ఆర్‌సిఎం పీఠాధిపతులు సగిలి ప్రకాష్‌కు అందజేశారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

*వైరా, సెప్టెంబర్26,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ 14వ వార్డు శాంతినగర్ ఎస్టీ కాలనీ రైతువేదిక సమీపంలోని ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్ఎస్‌పి కాల్వపై నిర్మాణం చేపట్టిన ఇంటిని మున్సిపాల్ అధికారులు, సిబ్బంది ప్రొక్లైన్‌తో కూల్చివేశారు. శాంతినగర్ ఎస్టీ కాలనీ ప్రక్కన ఎన్ఎస్‌పి కెనాల్ స్థలాలను కొంతమంది ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణాలను చేపట్టారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టడంతో మున్సిపాల్ కమీషనర్ వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్ నిర్మాణ పనులను పరిశీలించి ప్రొక్లైన్‌తో బిల్డింగ్ నిర్మాణాన్ని తొలగింపజేశారు. దీంతో పాటు మరికొంతమంది స్థానికులు ఖాళీగా ఉన్న ఎన్ఎస్‌పి కెనాల్‌పై ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో ఇళ్ళు నిర్మాణం చేపట్టేందుకు కర్రలు జెండాలు నిలిపి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్, వేణు టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్, రెవెన్యూ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి





*ఎర్రుపాలెం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:*

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మీనవోలు గ్రామసమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన ప్రకారం... మధిరలోని వట్టికొండ వారి వీధికి చెందిన షేక్.షారుక్(26)మీనవోలు గ్రామం నుంచి పల్సర్ బైక్‌పై విజయవాడ వైపు వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలున్నారు. మృతుడి తల్లిదండ్రులు ఇరువురు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షిర్డీ సమాచార కేంద్రాన్ని విజయవాడలో ఏర్పాటు చేయండి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*



షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్టు సమాచార కేంద్రాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని, తద్వారా సాయి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని పంచాయతీరాజ్ చాంబర్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ డైరెక్టర్ భీమి రెడ్డి పుల్లారెడ్డి గురువారం షిర్డీలో ట్రస్టు ఉప కార్య నిర్వహణాధికారి తుకారం బావులేకు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన పత్రికలకు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సాయి నాధుని దర్శనం కోసం ఎక్కువ మంది భక్తులు వస్తున్నారని, హైదరాబాదులో మాత్రమే సమాచార కేంద్రం ఉందని ఆయన అన్నారు. బెంగుళూరులో సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్న షిర్డీ సంస్థాన్ ట్రస్టు విజయవాడలో కూడా ఏర్పాటు చేస్తే లక్షలాది మంది భక్తులకు సమాచారం కేంద్రం ఉపయోగ పడుతుందని పుల్లారెడ్డి అన్నారు.

### ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

# నిరుపేద వైశ్యులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత

*వైరా, సెప్టెంబర్26,ప్రభాతవార్త:*





ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కార్పొరేషన్ నుండి నిరుపేద ఆర్యవైశ్యులకు అందేలా చేస్తానని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కాల్వ సుజాత పేర్కొన్నారు. వైరాలో కాల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించిన అనంతరం మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులందరికి అండగా ఉంటానని గత ప్రభుత్వం ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. 25లక్షల మంది ఆర్యవైశ్యుల మనోభావాలకు అనుగుణంగా నా సాయిశక్తుల కృషి చేసి వారికి అండగా ఉండి ఎలాంటి సమస్య వచ్చినా ముందుకు సాగుతానని కాల్వ సుజాత అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడం బాధాకరమైన విషయం అని ఆమె తెలిపారు. ఈ సభలో శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వైరా ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో‌ఉంటానని వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని తెలిపారు. అనంతరం 20 మంది నిరుపేద ఆర్యవైశ్యులకు శాశ్వత సభ్యత ధృవపత్రాలను సుజాత అందించారు. .

సుజాతకు ఘనస్వాగతం

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా మొట్టమొదటిసారిగా వైరాకు వచ్చిన కాల్వ సుజాతకు అభిమాన సంఘం ఘనంగా స్వాగతం పలికింది. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి రామాలయం దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిట్టపల్లి రాఘవరావు గ్రంధి ప్రవీణ్‌కుమార్, రాయల నారాయణరావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికిన అనంతరం బారీ ర్యాలీతో ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు కాల్వ సుజాత అభిమాన సంఘం కార్పొరేషన్ ఛైర్మన్‌ను శాసనసభ సభ్యులు రాందాస్‌నాయక్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర టిపిసిసి అధికార ప్రతినిధి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దొబ్బల సౌజన్య, పెనుగొండ ఉపేందర్‌రావు, అనుమోలు భాస్కర్‌రావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, తాటికొండ రాము, బందారుపల్లి కృష్ణారావు, మొరిశెట్టి జనార్ధన్, మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజారావు, అనుమోలు కుమారి, కంభంపాటి సత్యనారాయణ, నాళ్ల అప్పారావు, ఏదునూతల రవి, కొదుమూరు భాగ్యలక్ష్మి, శేషుకుమారి, రాయల ఉమారాణి, గ్రంధి పద్మ, మిట్టపల్లి మంజుల, తాటికొండ వాణి తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

This is to inform to the Public at large that Our Corporation has sanctioned a Term Loan of Rs.435.00 Lakhs to **M/S.UMA MARBLES & GRANITES**, Rep by its Proprietor: Sri Puchhakayala Kamalakar, situated at Sy.No.253/Aa, 250/E, 254 & 255, Kachirajugudem (V), Khammam Rural (M), Khammam District, for purchase of machinery for excavation of Granites Blocks at its Quarry under General Loan Scheme. The following properties are offered as Collateral Security for the above Loan:

**COLLATERAL SECURITY:**

Property belongs to M/s.Vignatha Stones, Rep by its Proprietor: Sri Puchhakayala Kamalakar.

Freehold interest in unit land and building bearing D.No.7-46 along with land admeasuring 1511.11 Sq Yds or 1263.43 Sq.Mts, covered by Sy.No.163/AA1 situated at Pallegudem Village, Khammam Rural Mandal and Khammam District, and the property bounded East: Vacant Land of Komaribathina Pedda Sangaiah and Komaribathina Nagaiah @ Nageswara rao, West: Khammam to Mahabubabad R& B Road, North: Vacant Land of Komaribathina Pedda Sangaiah and Nagaiah @ Nageswara rao, South: Vacant Land of Chunduri Kamalamma and Rainy water Canal. together with buildings constructed / to be constructed thereon.

Hence, any person/institution, banks, having any claim/right/interest or any objections for mortgage of the above property in favour of our corporation shall inform to the undersigned in writing with the documentary proof/ evidence within 7 days of this notice, otherwise it shall be deemed that the above properties are free from encumbrance, charges, adverse claims and the corporation will proceed further with the equitable mortgage transaction. Please note that objections received after the said notice period are not at all binding on the Corporation.

Date: 26.09.2024

**BRANCH MANAGER**
**A.P. STATE FINANCIAL CORPORATION**
E. Rama Rao Complex, 2nd Floor, Station Road, KHAMMAM. (08743-234566)




## యువత సన్మార్గంలో నడవాలి

### -ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవడం ద్వారా భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ అన్నారు. గురువారం అఖిల భారత విద్యార్థి సమైఖ్య (ఏఐఎస్ఎఫ్) భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ రూల్స్ పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ .. విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకూడదని, అదేవిధంగా డ్రగ్స్ సప్లై చేయకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు పడతాయని, చదువుకునే వారి జీవితాలు నాశనమైపోతాయని తెలియజేశారు. సమాజానికి, తల్లిదండ్రులకు దూరమై జైలులోనే గడపాల్సి ఉంటుందని అన్నారు. మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు, సమాజానికి ఒక మంచి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు, యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల ఎన్నో మేలులు జరుగుతాయని, హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉండాలని, వీటి వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల తమ యొక్క ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు వారి యొక్క కాలనీలలో గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు సాధనపల్లి సతీష్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్‌కుమార్, కంభంమెట్టు శ్రీనివాస్, కవిత, మహేష్, పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

అఖిల భారత విద్యార్థి సమైఖ్య (ఏఐఎస్ఎఫ్) భద్రాచలం కమిటీ నూతన కమిటీని ఆ సంఘ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడిగా ఎస్కే నయంపాషా, ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు జీవన్, ఉపాధ్యక్షులుగా జీవన్‌చందు, జగదీష్ రాజేష్, నితిన్, నందు, శ్యామ్, గణేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ .. విద్యార్థుల సమస్యలపై నూతన ఉత్తేజంతో ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ పూనారు.

## స్వచ్ఛతాహీ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం ఏర్పాటు

చర్ల ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం డీఆర్ శ్రీదర్ ఆధ్వర్యంలో కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 12 పంచాయతీల సిబ్బందికి బీపీ, షుగర్, ఇతరత్రా వ్యాధులకు, టీ హబ్ ద్వారా అన్ని రకాల పరీక్షలు చేయడం, మందులు పంపిణీ చేయడం జరిగిందని, పరిసరాల పరిశుభ్రత పాటించే క్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత అలాగే జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ. వలి హజరత్ అలీ, సీహెచ్ఓ రామలక్ష్మి, హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెచ్‌వీ కనకదుర్గ, పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ గొప్పదనం వీరపోరాటాల గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో : చాకలి ఐలమ్మ జయంతిని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ అని, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

-విద్యార్థులకు మోటివేషన్ : దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి అధ్యక్షతన విద్యార్థి, విద్యార్థులకు మోటివేషన్ (ఇంపాక్ట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. మెంటర్ ఇంటూరి భాస్కర్‌రావు విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను ఉపయోగించి హంటింగ్ చేస్తే చర్యలు తప్పవు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



విద్యుత్‌ను ఉపయోగించి పంటపొలాలలో అడవి జంతువులను వేటాడితే ఉపేక్షించేది లేదని బూర్గంపహాడ్ మండల విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం ప్రాంతంలో గత మూడు రోజులుగా విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పరిశీలన చేయగా భాస్కర్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న మొక్కజొన్న, మిరప, వరి లాంటి పొలాలలో అడవి జంతువులను వేటాడే క్రమంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు 11 కే.వీ విద్యుత్‌ను ఉపయోగిస్తూ హంటింగ్ (విద్యుత్‌షాక్)కు పాల్పడుతున్నారని, వాటి ఆనవాళ్ళను విద్యుత్ శాఖ సిబ్బంది గుర్తించడం జరిగిందని, ఆ వక్తుల పేర్లు కొంతమంది రైతులకు తెలిసినప్పటికి విద్యుత్ శాఖ వారికి చెప్పకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ విద్యుత్ షాక్ హంటింగ్ వల్ల జంతువులతో పాటు, మనుషులకు కూడా ప్రమాదం పొంచి ఉందని, రైతులకు ఏ సమయమైనా విద్యుత్ శాఖ కరెంటు సప్లై చేయడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ ఇలాంటి అవాంతరాలు జరిగినప్పుడు అక్కడ విద్యుత్ సరఫరా ఇవ్వాలన్న చాలా రిస్కుతో కూడిన పని అని తెలియజేశారు. ఇప్పటికైనా వేటగాళ్ళు ఇలాంటి పనులను మానుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు అన్ని సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, పొలాల్లో ఎక్కడా కరెంటు వేట ఆనవాళ్ళు కనపడితే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

## దివ్యాంగులకు అందిస్తున్న పథకాలపై అవగాహన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సంబంధించిన సహిత విద్య, సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లల స్క్రీనింగ్ చెక్‌లిస్టు ప్రశస్తయాప్‌పై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ భద్రాచలం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట పాఠశాల నందు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు వైకల్యంలో ఉన్న వివిధ రకాల గురించి, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సంబంధించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల వివరాలు నమోదు చేసే ప్రశస్త యాప్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట హెచ్.ఎం పి.రామకృష్ణ, ఐఈఆర్‌పీలు ఎస్.పద్మావతి, ఆర్.సుమలత, సీఆర్‌పీలు గోపి, రామకృష్ణ, బేబికుమారి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం ఐటీసీ వావ్ సంస్థ (ఈశ్రీ ఫౌండేషన్) ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లలను ఆరోగ్యంగా రక్షించుకోవాలన్నా, మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్న, ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే వరకు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలని, పిల్లలుక ప్రతి రోజుమొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలని, భద్రాచలం పట్టణ ప్రజలకు డా.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటితేనే మన నుంచి రోగాలను దూరం చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఐటీసీ వావ్ సంస్థ కో.ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కో.ఆర్డినేటర్‌లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామపంచాయతీ సూపర్‌వైజర్‌లు సంధ్య, జగదీష్, నిఖిలేష్, ఎం.మనోహర్, రమేష్, నాగేంద్ర, భీమపాక, మనోహర్, సీఆర్పీలు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాం ద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములైన పొడిచేటి రామభద్రాచార్యులు, అమరవాది మధులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతా రోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## మావోయిస్టులు వ్యతిరేకంగా వెలసిన వాల్‌పోస్టర్

చర్ల, ప్రభాతవార్త :



మావోయిస్టుల పార్టీ 20 సంవత్సరాల సంబురాలు ఎందుకోసం .. ఎవరి కోసం .. అంటూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆదివాసీ హక్కుల సంఘం పేరిట గురువారం చర్లలోని పలుచోట్ల వాల్‌పోస్టర్‌లు దర్శనమిచ్చాయి. ఈ వాల్‌పోస్టర్‌లలో ఈ విధంగా పేర్కొని ఉంది ... గత పది సంవత్సరాలలో మా ఆదివాసీ, దళిత బిడ్డల బతుకును ఛిద్రం చేసి, చదువులకు, ఉద్యోగాలకు, ఉపాధికి దూరం చేసిప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను మాకు అందకుండా చేసినందుకా మావోయిస్టు పార్టీ సంబురాలు చేసుకుంటున్నది? మావోయిస్టు పార్టీ మాయదారి మాటలను, పాటలను నమ్మి పార్టీలో చేరిన సుమారు 5500ల మా బిడ్డల ప్రాణాలు పోగొట్టినందుకా మీరు సంబురాలు జరుపుకుంటుంది? నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా సమసమాజ స్థాపిస్తామని మీ రాజ్యాంగంలో రాసుకున్నప్పటికి అధిపత్య కులాలకు చెందిన వారే మీ పార్టీలో అగ్రనాయకులుగా చెలామని అవుతూ మా ఆదివాసీ దిత బిడ్డలను అణగదొక్కుతూ, ఇన్‌ఫార్మర్‌ల పేరుతో నీలాంటి ఆడబిడ్డలను హత్య చేసినందుకా మీ సంబురాలు? మా పార్టీలోని ఆధిపత్య కులాల అగ్రనాయకుల మధ్య తలెత్తిన విభేధాలను కప్పిపుచ్చుకోవడానికి, మా ఆదివాసీ బిడ్డల ఆటపాటలతో సంబురాలు జరుగుతున్నారు ఎందుకు అంటూ ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొనగా .. మావోయిస్టులు వద్దు - మాకు అభివృద్ధే ముద్దు అంటూ నినదించారు.

## జీఎం కార్యాలయం ఎదుట బీఎంఎస్ నేతల ధర్నా






రుద్రంపూర్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీవీఎస్ పవన్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... సీఎంపీఎఫ్‌లో జరిగిన అవినీతిపైన సీబీఐతో విచారణ జరిపించి దోషులను కనుగొని కార్మికుల కష్టపడ్డ సొమ్ము మొత్తం రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లాభాలపైన కార్మికుల్లో గందరగోళం నెలకొందని, దీనిపైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం చందర్, సింగారి శ్రీనివాస్, నాగేశ్వరరావు, బడే రమేష్, స్వప్న, అరవింద్, రమేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## నికర లాభాల్లో వాటా 33 శాతం వెంటనే చెల్లించాలి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
సింగరేణి సంస్థకు వచ్చిన నికర లాభం రూ.4701 కోట్లలో 33 శాతం వాటా రూ.1551 కోట్లను కార్మికులకు పెంచాలని టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో డైరెక్టర్ పా వెంకటేశ్వర్‌రెడ్డిని కలిసి మెమోరాండం అందజేశారు. సంస్థపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని, మిగిలిన 67 శాతం వాటాను సంస్థ అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మిక సంఘాలను కలుపుకొని దశల వారీగా ఆందోళనలు చేయడానికి సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, వసికర్ల కిరణ్, రాసూరి శంకర్, బూర్గుల రవికుమార్, కాగితపు విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వాన్ని అందించిన సాబీర్‌పాషా



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
ఏఐటీయూసీ, సీపీఐలో సుదీర్ఘకాలం పనిచేసి పార్టీ వీడిన మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుత్తుల సత్యనారాయణ తిరిగి మాతృసంస్థలో చేరారు. చుంచుపల్లి మండలం బాబూక్యాంప్ ఏరియాలోని సీపీఐ కార్యాలయం రజబ్అలీ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణకు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషు, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, భూక్యా దస్రు, జక్కుల రాములు, యాండ్ర మహేష్, భాగం మహేశ్వరరావు, గోపీ కృష్ణ, మూడ్ గణేష్ పాల్గొన్నారు.

## రెండో వార్డులో ఐలమ్మ జయంతి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
రెండో వార్డులోని తాండ్ర నాగబాబు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావూరి వీరభద్రం, పతంగి రామకృష్ణ, రాజయ్య, భవాని, వాణి, లక్ష్మీ, సకినాబి, మహబూబి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామిలు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. మేనేజర్ ప్రసాద్ రవిబాబు, రెవెన్యూ ఆఫీసర్ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామవరం కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులను పర్యవేక్షించిన రజాక్



రుద్రంపూర్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
కార్మిక ప్రాంతమైన రామవరం కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు పరిశీలించారు. కమ్యూనిటీ హాల్‌లో ఆధునీకరణ పనులను శుభకార్యాలకు అవసరాల నిమిత్తం నిర్మాణం శర వేగంగా జరుగుతున్నాయి. కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉంది. దీని కోసం ఏరియా జీఎం శాలెంరాజు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బూటిక రాజేశ్వరరావు, గౌస్, ఎండీ సత్తార్ పాషా, అశోక్, సిహెచ్ కుమార్, కొమరయ్య, తిరుపతి, రహీం, బింగి గోపాల్, పూర్ణ, భానుకమల్, జానీ పాషా, ప్రసాద్, మహ్మద్ జానీ, రాజేందర్, కొండలు, రాంధాని, శ్రీకాంత్ శర్మ, నరేష్, జోగేశ్వరరావు, శేఖర్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి

జూలూరుపాడు, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):



బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మోసం చేసింది జూన్ నెలలో ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు ఖరీఫ్ సీజన్ అయిపోతున్న కూడా ఇంత వరకు రైతులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని, సీతారాం ప్రాజెక్టు డిజైన్ మార్చి జూలూరుపాడు నుంచి ఏన్కూరు వరకు రైతులకు ఒక నయా పైసా కూడా డబ్బులు ఇవ్వకుండా నీళ్లు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. అనంతరం బీజేపీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. జూలూరుపాడు, పడమటి నర్సాపురం, బేతాళపాడు, కరివారిగూడెం, కొమ్ముగూడెం, మాచినేనిపేట, సూరారం, పాపకొల్లు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు., ఈ కార్యక్రమంలో చిలుకూరి రమేష్, నెల్లూరు కోటేశ్వరరావు, మాదినేని సతీష్; తెల్లం నరసింహారావు, నున్న రమేష్, వంశీ, చంద్రశేఖర్, దుద్దుకూరు కార్తీక్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

వినోబానగర్‌లో ఐలమ్మ జయంతి

మండలంలోని వినోబానగర్ గ్రామ రజకులు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతిని నిర్వహించారు. సిరికొండ శుభాకర్ పాల్గొని మాట్లాడుతూ..... భూమి కోసం, భుక్తి కోసం, బానిస బతుకుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన ఐలమ్మ పేరును తెలంగాణ ప్రభుత్వం గుర్తించి కోటి ఉమెన్స్ కళాశాలకు ఐలమ్మ పేరును పెట్టడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, సిరికొండ పెద్ద నరసింహారావు, తంబారపు శ్రీను, సిరికొండ కృష్ణ, నరసింహారావు, ముదిగొండ వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సింగరేణి ఎడ్యుకేషన్ జీఎంగా బాధ్యతలు చేపట్టిన గుండా శ్రీనివాస్



కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
సింగరేణి ఎడ్యుకేషన్ జీఎంగా తెలంగాణ (గుండా) శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం బలోపేతం చేయడానికి కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్‌లో తెలంగాణ అధికారులు ఉద్యోగులు ఎవరు సహకరించని సమయంలో పూర్తిగా ఆంధ్రా అధికారులు, ఉద్యోగులు ఎవరు సహకరించని సమయంలో పూర్తిగా ఆంధ్రా అధికారుల కనుసన్నల్లో సింగరేణి హెడ్డాఫీస్ కొనసాగుతున్న నేపథ్యంలో ఏకైక తెలంగాణ బిడ్డగా గుండా శ్రీనివాస్‌రావు గళమెత్తారని, ఉద్యమానికి ఊతమిచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి కనకరాజు, గౌస్, కొమరయ్య, మదన్, స్వామి, బాలకృష్ణ, సలీం, వల్లాల రాజలింగు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఈఅండ్ఎంకు ఏడాది పదవీ కాలం పొడిగింపు



కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
సింగరేణి సంస్థలో డైరెక్టర్ (ఈఅండ్ఎం)గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణరావు పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. మరో ఏడాది పదవీ కాలం పొడిగిస్తూ సీఎండీ బలరాం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హెడ్డాఫీస్‌లో జీఎం సీపీపీ జక్కం రమేష్, అధికారులు దిలీప్ కుమార్, మనోజ్ కుమార్, మీనాజుద్దీన్, కార్తీక్ శర్మ, సుందర్, పలువిభాగాలఅధిపతులుఅభినందనలు తెలిపిపుష్పగుచ్ఛాలు అందజేశారు.

## మున్సిపాలిటీలో వేస్ట్ టూ ఇన్‌స్టాలేషన్ ఎగ్జిబిషన్



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
స్వచ్ఛతాహీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ శ్రీ ఫౌండేషన్ ఐటీసీ వావ్ ఆధ్వర్యంలో వేస్ట్ టూ ఆర్ట్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని ఎగ్జిబిషన్‌ను తిలకించారు. చిన్నారులు తమ ఇంట్లో ఉండే పాడి చెత్తతో తయారు చేసిన వస్తువులను పరిశీలించి సూచనలు చేశారు. గాంధీ జయంతి సందర్భంగా చిన్నారులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి నరసింహారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, వీరభద్రాచారి, ఈశ్రీ ఫౌండేషన్ ఐటీసీ వావ్ ప్రతినిధి రవి పాల్గొన్నారు.

## సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ర్యాలీ, నిరసన మహా ప్రదర్శనను జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
ఈ నెల 28వ తేదీన సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరపనున్న ర్యాలీ, నిరసన మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని కొడమసింహాం పాండురంగాచార్యులు కోరారు. కలియుగ దైవం తిరుమల తిరుపతి స్వామి వారి వద్ద జరిగిన అపచారాన్ని ఖండిస్తూ ఎంజీరోడ్‌లోని గణేష్ టెంపుల్ నుంచి విద్యానగర్‌కాలనీలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు జరపున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో దారా రమేష్, ఇంద్రగంటి శంకర్ ప్రసాద్ శర్మ, కొడమంచిలి రాధాకృష్ణ శర్మ, పాలడుగు వర్ధన్‌రావు, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
పట్టణంలోని జీఆర్‌బస్తీకి చెందిన వడ్లకొండ రాజు (37) అప్పుల బాధతో, ఆఫీస్‌లో పని ఒత్తిడి తట్టుకోలేక పాయిజన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హెచ్‌డీఎఫ్‌సీ కొత్తగూడెం బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్ కలెక్షన్ డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి రెండు నెలల బాబు ఉన్నాడు. అతని భార్య నాగప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తనకున్న అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మరణ వాంగ్మూలం రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## మాదక ద్రవ్యాల నివారణకు బాధ్యతగా తీసుకుందాం

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
మానవాళికి పెను ప్రమాదంగా మారుతున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించేందుకు ప్రతీ ఒక్కరూ ప్రతినబూనాలని ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్‌లు అన్నారు. స్థానిక త్రివేణి హాస్టల్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే చెడు ప్రభావాల గురించి గురువారం అవగాహన కల్పించారు. ఎక్కువ శాతం యువత మాదక ద్రవ్యాల వినియోగానికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశలోనే చెడు సహవాసాలు చేయకుండా భవిష్యత్తును ఉన్నత మార్గంలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఎన్నో ఆశలతో పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేందుకు ఇప్పటి నుంచే శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో న్యాయవాది మృతి

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
న్యాయవాది అంకం మల్లేష్‌కు దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడగా కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం వెళ్లి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. మల్లేష్ మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, రవిచంద్ర, తోట మల్లేశ్వరరావులు సంతాపం తెలిపారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
కొత్తగూడెం క్లబ్‌లో ఈ నెల 25వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు 2024లో సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినులు ప్రతిభ కనపర్చినట్లు ప్రిన్సిపాల్ యూస్సీరాణి తెలిపారు. వక్తృత్వ పోటీల్లో శ్రావణి, కవిత్వంలో విజయలక్ష్మీ, గ్రూప్ సాంగ్‌లో అంకిత టీం, సోలో సాంగ్‌లో అలేఖ్య, సోలో డాన్స్‌లో పూజితలు బహుమతులు సాధించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పాల్వంచ డిప్యూటీ తహసీల్దార్ సుంకరి శ్రీనివాస్ పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పక్కా సమాచారం మేరకు లారీలో అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, వాహనంలో సుమారు 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉందని గుర్తించి స్వాధీనం చేసుకొని లారీలతో తరలిస్తున్న డ్రైవర్‌పై 6ఏ కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన రేషన్ బియ్యం విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందన్నారు. మహబూబాబాద్ నుంచి ఒడిస్సా రాష్ట్రానికి రేషన్ బియ్యం రవాణా చేసినా, కొనుగోలు చేసినా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఒక నాయకుడి అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్న స్థానికుడు - ఒకే ఇంటికి రెండు ఇంటి నంబర్లు



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
ధన, ఆర్థిక, రాజకీయ, అంగ బలంతో అధికారులను కేటీపీఎస్ ఆర్టిజన్ మోహన్‌రావు, అతని అనుచరులు తప్పుదోవ పట్టిస్తున్నారని బాధితులు ఆరోపించారు. పాల్వంచలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బానోత్ స్వాతి దంపతులు తమకు జరిగిన అన్యాయంపై ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... 5.5.2023 సంవత్సరంలో ఇందిరా కాలనీ 13వ వార్డు మసీదు రోడ్‌లో 231 గజాల ఇంటి స్థలం భూక్యా బుజ్జి వద్ద కొనుగోలు చేశామని, ఆ స్థలంలో మోహన్‌రావు ఎలాంటి హక్కు పత్రాలు లేకుండా ఆ స్థలంలో నాకు కొంత స్థలం ఉందని, కొందరు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో భూ కబ్జాలకు పాల్పడుతూ తమను బయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. తప్పుడు పత్రాలను సృష్టించి మాపై దాడికి దిగుతున్నాడు. తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

### మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కోనేరు చిన్ని - ఇద్దరు డాక్టర్లు ఉండటం బాధాకరం



కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) గురువారం ఆస్పత్రిని సందర్శించారు. గర్భిణీల వార్డు, మెడికల్ వార్డు, ఆస్పత్రి పరిసరాలను తిరిగి అక్కడ డాక్టర్, స్టాఫ్ నర్సులు, వాచ్‌మెన్లను కలిసి ఇకనకడ ఏం




వసతులు లేవని తెలుసుకోవడం జరిగింది. స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదని, జనరేటర్ లేదని, ఇద్దరే డాక్టర్లు ఉండటం వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందించలేకపోతున్నారని, వచ్చిన వాళ్లని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నారని అన్నారు. ఈ సమస్యపై మంత్రికి వివరించి, కలెక్టర్‌కు చెప్పి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట రావి రాంబాబు, ఉమర్, రవిగౌడ్, జానీ పాషా, గణేష్, దొమ్మేటి నాగేశ్వరరావు, నజీర్, సత్యరాజ్, సారంగపాణి, అల్లి వినయ్, అజ్గర్‌లు ఉన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## లివర్ డ్యామేజీతో చికిత్స పొందుతున్న యువకుడికి ఆర్థిక సాయం



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
పాల్వంచకు చెందిన మిర్యాల నాగేశ్వరరావు, వీరలక్ష్మీ దంపతులకుమారుడు సైదేశ్వరరావు లివర్ డ్యామేజ్ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ తనవంతు సాయంగా రూ.5 వేలును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన మిత్రులు తాటికొండ రామకృష్ణ, కొత్తగుండ్ల కుటుంబరావు, పెనుగొండ కార్తీక్, గర్రె శివ, శేగు జనార్ధన్, కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, సంకా రవి, బెంగూళూరు బేకరీ సతీష్‌లు రూ.13 వేలు నగదును అందించారు.

## ఉద్యమస్ఫూర్తితో మహిళా లోకానికే వన్నె తెచ్చిన తెలంగాణ వీరనారి ఐలమ్మ



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
భూస్వాముల పెత్తందారీ విధానాలకు తనదైన శైలిలో ఉద్యమించి ఉద్యమస్ఫూర్తితో మహిళా లోకానికే వన్నె తెచ్చిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం పాల్వంచ పెట్రోల్‌బంక్ వద్ద బీసీ సంక్షేమ సంఘం అధనయక్షుడు మసన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, కాపర్తి వెంకటాచారీ, వాసుమల్ల సుందర్‌రావు, శనగా రాంచందర్‌రావు, గంధం నరసింహారావు, విశ్రాంత ఉద్యోగి శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీల ఎన్నిక

రుద్రంపూర్, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:
ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు వెల్ఫేర్ అసోసియేషన్ సిటీపీ ఎస్ఎస్ఈ డబ్ల్యూఏ ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఏర్పాటు చేశారు. మణుగూరు, కొత్తగూడెం, మధిరలకు చెందిన ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోని 2024 సంవత్సరానికి చెందిన టీచింగ్, నాన్ టీచింగ్, నాలుగో తరగతి సిబ్బంది ఇలా వివిధ వర్గాల నుంచి కమిటీలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ లెక్చరర్ మానయ్య, జనరల్ సెక్షన్ సత్యనారాయణలు నిర్వహించారు.



## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు



మధిరరూరల్, సెప్టెంబరు 26, (ప్రభాతవార్త):
మధిర టీవీఎం హైస్కూల్లో బుధవారం జరిగిన మధిర జోనల్ స్థాయి క్రీడల్లో కబడ్డీ సీనియర్, జూనియర్ బాలికల విభాగాల్లో జడ్పీహెచ్ఎస్ మధిర హరిజనవాడ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో బాణోతు శిరీష, భూక్యా శ్రావణి, మాలోతు మౌనిక, జూనియర్ బాలికల కబడ్డీ విభాగంలో భూక్యా బిందు, నున్నావత్ నవ్య, భవానిలు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులతోపాటు పీడీ బొందిలి చైతన్యను పాఠశాల హెచ్ఎం నందూరి విజయశ్రీ, ఎంఈవో వై.ప్రభాకర్, ఏపీసీ చైర్మన్ కృష్ణవేణి, పీఎస్ హెచ్ఎం జవ్వాజి నటరాజకుమారి, హాస్టల్ వార్డెన్ రాములు, వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి అభినందించారు.

## వరద బాధితులకు అండగా నేరడ గ్రామ యువత 30వేల రూపాయల చెక్కు అందజేత



చింతకాని (ప్రభాతవార్త) :
ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సర్వం కోల్పోయిన మున్నేటి పరిసర ప్రాంత ముంపు బాధితులకు నేరడ గ్రామ యువత అండగా నిలిచారు. మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన యువకులు ముంపు బాధితులకు అండగా నిలవాలని వారికి ఎంతో కొంత తోడ్పాటును అందించాలని నిర్ణయించుకుని నేరడ గ్రామ యువత అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా యువకులంతా ఒకే తాటిపై ఉండి ఎవరికి తోచినంత వారు వరద బాధితులకు సహాయం చేశారు. ఆ డబ్బులన్నీ కలెక్ట్ చేయగా ముప్పైవేల ఎనభై ఏడు రూపాయలు జమ అయ్యాయి. అలా వసూలు చేయగా వచ్చిన మొత్తాన్ని గురువారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు, గ్రామ పెద్దలు పెరిక ప్రభాకర్, దస్తగిరి, గోగుల ఆదినారాయణలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ మధుసుధన్‌ను కలిసి రూ.30087 చెక్కు రూపంలో అందజేశారు. ముంపు బాధితులకు గ్రామం తరపున అండగా నిలిచినందుకు ఆ గ్రామ పెద్దలు యువకులను అభినధించారు.

## చార్డ్ సంస్థ 30 వసంతాల వేడుకను విజయవంతం చేయండి

కామేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రాపురం గ్రామంలోని చార్డ్ సంస్థ కార్యాలయంలో ఈ నెల 29న ఉదయం 10గంటలకు సంస్థ 30వ,వసంతాల వేడుకను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సామల బాబు తెలిపారు.సంస్థ ను స్థాపించి 30ఏళ్ళు కావడంతో ఆవిర్భావ వేడుకను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు, రైతులు, లబ్ధిదారులు, అధికారులు,ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




మధిరరూరల్, సెప్టెంబరు 26, (ప్రభాతవార్త):
చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆరోగ్య పర్యవేక్షకుడు(మధిర ఆశమిత్ర) లంకా కొండయ్య సూచించారు. మధిరలోని టీవీఎం హైస్కూల్లో జరిగిన జోనల్ క్రీడలకు హాజరైన పలు మండలాలకు చెందిన హైస్కూల్ విద్యార్థులకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ తరపున కొండయ్య బృందం నోగంజా...నో డ్రగ్స్ అంటూ క్లాత్ బ్యానర్ ధరించి విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. తెలిసితెలియని కొంతమంది పిల్లలు మత్తు పదార్థాలకు ధనాపేక్ష కోసం వారిని అడ్డుపెట్టుకొని వారి జీవితాలు నాశనం చేస్తున్నారన్నారు. కావు ప్రతి విద్యార్థి చెడుర వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, జోనల్ క్రీడల కమిటీ నిర్వాహకులు ఎంఈవో వై.ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు విజయభాస్కర్, కోనా రమేష్, జమలయ్య, సాంబశివారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరరావు అజీమ్, చిన్ని విజయరాజు, నరేష్, చైతన్య, జయాకర్, హెచ్ఎం శ్రీహరి పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





మధిరరూరల్, సెప్టెంబరు 26, (ప్రభాతవార్త):
తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని గురువారం మధిరలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం గడీయలపై గలమెత్తి భూపోరాటానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ తెగువని ప్రపంచానికి చాటిచెప్పారని తెలంగాణ ఉద్యమకారిణిగా స్మరించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే మాజీ



ముఖ్యమంత్రి కేడీసీఆర్ ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, బిక్కి ప్రసాద్, చావా వేణు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, ముత్తవరపు ప్యారి, ఉమామహేశ్వర్‌రెడ్డి, నాగులవంచ రామారావు, ఆళ్ల నాగబాబు, ఖురేషి, పరిశా శ్రీను పాల్గొన్నారు.

రజకసంఘం ఆధ్వర్యంలో...
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలను రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధిరలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి తహసీల్దార్ రాంబాబు, మునిసిపల్ చైర్మన్ మొండితోక లత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, డాక్టర్ వాసిరెడ్డి రామనాథంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని కొనియాడారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ధైర్య సాహసాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగోటి వెంకటేశ్వరరావు, నిడమానూరి వంశీకృష్ణ, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్, యర్రగుంట రమేష్, మల్లాది హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## తమ్మారపును పరామర్శించిన సిపిఐ నాయకులు



బోనకల్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)
మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య ద్వితీయ కుమారుడు, ప్రముఖ పత్రికా విలేకరి తమ్మారపు వెంకటేశ్వర్లుకు ఇటీవల ఖమ్మం ప్రయివేటు ఆస్పత్రిలో కంటి ఆపరేషన్ జరిగింది. మండల కేంద్రంలో వెంకటేశ్వర్లును సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్‌లతో కలిసి గురువారం పరామర్శించారు. తమ్మారపును పరామర్శించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, ఆకెన పవన్, బోళ్ల ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## ఎంఈవోను సన్మానించిన యూటీఎఫ్ నాయకులు



ఎర్రుపాలెం, సెప్టెంబరు 26, (ప్రభాతవార్త):
మండల ఇన్‌చార్జ్ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన బి.మురళీమోహన్‌ను గురువారం టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని, నాణ్యమైన భోజనం అందించేందుకు కృషిచేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించాలని విన్నవించారు.
ఎంఈవో మురళీమోహన్ మాట్లాడుతూ అందరు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి సమన్వయంగా మండల విద్యాభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, లంకా నాగేశ్వరరావు, నీలం అజయ్‌కుమార్, సుబ్బరామరాజు, ఎం.నాగేశ్వరరావు, ఎం.రవికుమార్ పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో ఐలమ్మ జయంతి

మధిరరూరల్, సెప్టెంబరు 26, (ప్రభాతవార్త):
మధిరలోని తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు.
ఐలమ్మ చిత్రపటానికి తహసీల్దార్ ఆర్.రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళీ, కె.రాజశేఖర్, వాసు, సాయి, చారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం





**రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు**

**పాలేరు ఎడమ కాల్వ కట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

**శాశ్వత పరిష్కారం కోసం కట్టను 10 అడుగులు పెంచుతాం**

**పాలేరు ఎడమ కాల్వనీటి విడుదల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. కూసుమంచి మండలం హట్యాతండాలోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ గురువారం పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ కట్టవైపు ఊట నీటిని 100హెచ్‌పి సామర్థ్యంగల 11 మోటర్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తిపోసే ప్రక్రియను అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ విభాగాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. నీరు ఎలా వచ్చిందో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పాలేరు నుంచి జుజ్జుర్లావుపేట వైపు కట్ట చివరి వరకు నడిచి కట్ట పటిష్టతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ పాలేరు ఎడమ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. పాలేరు ఎడమ కాల్వ ద్వారా 2500 నుంచి 3000 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం 10.9 అడుగుల ప్రవాహం మేర నీరు విడుదల అవుతుందన్నారు. క్రమక్రమంగా నీటి ప్రవాహం పెంచుతూ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వానాకాలం పట సంరక్షణ కోస చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఇర్రిగేషన్ ఇఇ అనన్య, కూసుమంచి తహాశీల్దార్ సురేష్, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచిపోయారని అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తికోసం సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, సిపిఓ ఎ.శ్రీనివాస్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కె.రవిబాబు, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్‌బాబు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్‌రావు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ సాయుధపోరాటంలో చాకలిఐలమ్మ పాత్ర కీలకం

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :

తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వీరనారి చాకలిఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలిఐలమ్మ పాత్ర ఘననీయమన్నారు. భూమి కోసం భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం దొరలపై తిరుగుబాటు చేసిన చరిత్ర ఐలమ్మదన్నారు. తొలుత ఆయన ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మణుగూరు మండల, పట్టణ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, నూకారపు రమేష్, జావిద్‌పాష, బోశెట్టి రవి, ఆవుల నర్సింహారావు, మడి వీరన్నబాబు, హబీబ్, జక్కం రంజిత్, బర్ల సురేష్, చెన్నకేశవులు, నర్సయ్య, వెంకన్న, సురేష్, రాజారాం, సత్యనారాయణ, అప్పయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**- మణుగూరు ఎంపీడీవో ఆఫీసులో..**

మణుగూరు ఎంపీడీవో కార్యాయలంలో గురువారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో..**

మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం చాకలిఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండలంలోని పీవీకాలనీ క్రాస్‌రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్దగల చాకలిఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సురేష్, గుడిపుడి కోటేశ్వరరావు, త్రిమూర్తులు, ముత్తయ్య, భాస్కర్, పాల్గొన్నారు.

**- పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో..**

మణుగూరు మండల పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలిఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీసంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, రుద్ర నాగరాజు, కోట శ్రీనివాసరావు, మేరుగు రవీందర్, కురి నరసింహారావు, మహేశ్వరపు రమేష్ పాల్గొన్నారు.



## భూమి కోసం, భుక్తికోసం రైతాంగ సాయుధ పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ

**- ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి**

**- నివాళులర్పించిన ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:



భూమి కోసం, భుక్తి కోసం, రైతాంగ సాయుధ పోరాటం చేసి మహిళల్లో పోరాట స్ఫూర్తిని నింపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఎస్పీ కార్యాలయంలో గురువవారం వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మ దళారులతో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని అన్నారు. ఈ కారర్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ జితేందర్, ఎంటీవో సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం అధనయక్షుడు శ్రీనివాసరావు, ఏవో జయరాజు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ జయంతి

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - ప్రభాతవార్త:





వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని, తెలంగాణ వీరవనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు పోరాటం చేసిన తెలంగాణ ముద్దుబిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రమాదేవి, డీఆర్‌డీవో విద్యాచందన, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, బీసీ కమ్యూనిటీ సంఘం నాయకులు ఇంద్రాల దుర్గయ్య, సుంకర అంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి మజిలీ చేరేదెలా...!



వరద దాటికి ధ్వంసమైన స్మశాన వాటిక ప్రాంతాలు



**ఖమ్మం,సెప్టెబర్ 26, ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలో కాల్వఒడ్డు హిందూ స్మశాన వాటిక ఇటీవల కురిసిన ఆకాల తుఫాన్‌కు మున్నేరు వరద ఉధృతి పెరిగి, స్మశాన వాటిక పూర్తిగా మునిగిపోయింది. దీంతో స్మశాన వాటికలోని స్నానఘట్టాల వద్ద ఉన్న కుళాయిలు ధ్వంసం అయ్యాయి. నీటి కొరత తీవ్రతరమైంది. అంత్యక్రియలు జరిపే చోటు నేలమట్టమైంది. పిండాలు పెట్టె, కర్మలు చేసే మెట్ల వద్ద ఇనుపపందిరి కూలిపోయింది. స్మశాన వాటికకు ఉన్న ఇరువైపులా ప్రహరీలు కూలిపోయాయి. దీంతో చివరి మజిలీ సాగేదెలానని ఖమ్మం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హిందూ స్మశాన వాటికకు వచ్చే మృతుల బంధువులు అంత్యక్రియలు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. స్మశాన వాటిక పూర్తిగా బురద నిలిచిపోవడంతో కాలు జారీ పడుతున్నారు. స్మశాన వాటికకు మృతదేహాలను తీసుకొచ్చే బంధువులు స్నానం చేసేందుకు ట్యాంక్‌లలో నీళ్ల లేకపోవడతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ఉధృతి తగ్గి కొన్ని రోజులు గడుస్తున్నప్పటికి స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర ఆలస్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి స్మశాన వాటికలో మరమ్మత్తులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంత్యక్రియలకు వచ్చే బందువుల వద్ద మంగలి నాగయ్య గుండుకు రూ.1116లు డిమాండ్ చేసి తీసుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మంగలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్




# ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా సే సీఖెన్ -2024 ప్రారంభం

**ఖమ్మం,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**
ఖమ్మ జిల్లాలోని ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా సే సీఖెన్-2024 అనే అనుభవాత్మక కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆర్ఎంఓ కళావతిబాయి ఆధ్వర్యలో మేరా యువ భారత్ తరపున జిల్లా అధికారి భాను హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 8 మంది అభ్యర్ధులలో బ్రౌన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కాలేజ్‌కి చెందిన 5 మంది విద్యార్ధులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. ఈ అనుభవాత్మక అభ్యాస కార్యక్రమం ద్వారా యువతకు ఆసుపత్రి సేవలపై అవగాహన కల్పిస్తూ వారిలోని సేవా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్ధులు వైద్య రంగంలో ప్రయోగిక అనుభవాన్ని పొందడమే కాకుండా సమాజ సేవలో తమ వంతు పాత్రను నిర్వహించే అవకాశం కూడా లభిస్తుందన్నారని స్పష్టం చేశారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలపై రోగులకు అవగాహనే కల్పించటంతో సహ పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు కూడా తెలియజేశారు.

# రేపు మెగా జాబ్‌మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారి ఎస్.మాధవి

**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**
వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాల భర్తీకి గాను రేపు (సెప్టెంబర్ 28న) శనివారం ఉదయం 10గంటల నుండి స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్,కాఫీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివ రాల కోసం 9063858341 నందు సంప్ర దించాలనిమాధవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జూనియర్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌కు హార్వెస్ట్ విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం,విద్యావిభాగం,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**
ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యాథమ్యాటిక్స్ ఎడ్యుకేషన్ ధానె వారి ఆధ్వర్యంలో జూనియర్ మ్యాథమ్యాటిక్స్ ఒలింపియాడ్ పరీక్ష వ్రాయుటకు అవసరమయ్యే అర్హత పరీక్ష మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2024కు తమ విద్యార్ధినీ, విద్యార్ధులు 30మంది ఎంపికైనట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ 31న దేశ వ్యాప్తంగా నిర్వహించిన మొదటి లెవల్ మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో తమ విద్యార్ధినీ, విద్యార్ధులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫిబ్రవరి 2025లో నిర్వహించబోయే రెండవ లెవల్ జూనియర్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షకు 30 మంది ఎంపిక కావడమే కాక, తమ విద్యార్ది జి.అర్జున్ 84 మార్కులతో మొదటి స్థానం సాధించగా ఎస్.అభిరామ్ 76 మార్కులతో రెండవ స్థానం, ఈషాసింగ్, కృష్ణ, సుచేత్, ఆయోగ్ ధీర్ 74మార్కులు సాధించి తృతీయ స్థానంలో



నిలిచారన్నారు. గణిత శాస్త్రంలో క్లిష్ట పద్దతిలో నిర్వహించే ఈ పరీక్షలో తమ విద్యార్ధినీ, విద్యార్దులు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గురువార హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్ధులను అభినందించి తదుపరి పరీక్షలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి బ్రాంచ్ ఇంచార్జ్‌లు జి.ఉమా మహేశ్వరరావు, కె.నాగరాజు,గణిత శాస్త్ర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# 29న బాలు యుగళ గీతాంజలి

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



తన పాటతో స్పష్టమైన వ్యాఖ్యానంతో చక్కనైన ఉచ్ఛారణతో తెలుగుబాషకు సొబగులద్దిన గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకొని ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈనెల 29 మొగిలి సమర్పణలో బాలు యుగళ గీతాంజలిని నిర్వహిస్తున్నామని సంస్థ అధినేత మొగిలి గుణకర్ తెలిపారు. గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యకు నివాళిగా సమర్పించే యుగళ గీతాంజలిలో గాయకులు ఎస్పీరమణ, ఆకుల గణపతిరాజు, ఆరేపల్లి పున్నయ్య, వివిరెడ్డి గళాలతో జతకలిసి వంజా మాలతి, కీర్తన, స్వప్న, కీర్తి యుగళ గీతాలను ఆలపిస్తారని వివరించారు. ఈగాన విభావరికి పుసులూరి శ్రీలత రామారావు కావేరి వ్యాఖ్యానం అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్‌గా భక్తి గీతాల గాయకుడు నటుడు నాగసాయి, కన్వీనర్‌గా కొడుమూరు రమేష్‌బాబు, కో-కన్వీనర్‌గా కొండపల్లి మురళీకృష్ణ వ్యవహరిస్తారని అన్నారు. పూర్తి వినోదభరితమైన ఈ సాంస్కృతిక వేడుకకు కళాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గుణకర్ కోరారు.

# చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధనకు పోరాడాలి

## బిసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి

**ఖమ్మం కల్చరల్,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**
వీర వనిత, తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని బిసి సంక్షేమ శాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం వీరనారిమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన జరిగిన చిట్యాల ఐలమ్మ జయంతి సభలో జ్యోతి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు పోరాటాల ద్వారానే తమ సాధికరతను సాధించగలరని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పరంగా మహిళలకు లభించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు తోటి మహిళలను చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిధి ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు ఎం.ఎఫ్ గోపినాథ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చరిత్రను మహిళలు విస్తృతంగా అధ్యయనం చేయాలని సూచించారు. తొలుత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బిసిసంక్షేమ శాఖ అధికారి జ్యోతి, డాక్టర్ గోపినాథ్, వీరనారీమణుల ఆశయస సాధన సమితి



నాయకులు కేక్ కట్ చేసి చిట్యాల ఐల మ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారిమణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు పుల్లూరి నాగయ్య, గుంతేటి వీం ర్భద్రం, జంగిపల్లి రవి, సమితి, ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జాన్ బి.కల్పన, జ్యోతి, చందు,లక్ష్మిభవాని, భావన, శ్రీదేవి,దీనకుమారి, లలిత, స్వాతి, మంజుల,పద్మ,బి.ఝాన్సీ, వీరన్న ,శ్రీనివాస్ నాయక్, రవీందర్‌నాయక్, గాయకులు ఫక్రుద్దీన్, రమ, నారాయణ పాల్గొన్నారు.




## సింగరేణి లాభాలవాటా అన్నివిభాగాల కాంట్రాక్టు వర్కర్లకు వర్తింపజేయాలి

**- సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వరరెడ్డికి ఇఫ్టూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన సింగరేణి లాభాలవాటా రూ.5వేలు షరతులు లేకుండా సింగరేణిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వర్తింపజేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వరరెడ్డికి ఇఫ్టూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే.యాకూబ్‌షావలీ, పి.సతీష్, ఆర్.మధుసూదన్‌రెడ్డి, వై.గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

**- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



మణుగూరు మున్సిపాలిటీలో కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే మణుగూరు మున్సిపాలిటీలో కోనోకార్పస్ చెట్లను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, తప్పకుండా కలెక్టర్ ఆదేశాలను అమలుచేయాలన్నారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి శివలింగాపురం, బంగారుగూడెం నుంచి చేపలమార్కెట్ వెళ్లే మార్గంలో కోనోకార్పస్ చెట్లు ఇప్పటివరకు తొలగించలేదని, వెంటనే తొలగించాలని కోరారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన గురువారం చాకలి ఐలమ్మ 29వ జయంతి వేడుకల్లో భాగంగా మణుగూరు మండల కేంద్రంలోని పీవీకాలనీ క్రాస్‌రోడ్డు హనుమాన్‌టెంపుల్ వద్దగల చాకలిఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉమర్, కొత్తపల్లి సీతారాములు, ప్రసాద్, సంపత్, రాములు, బీమ్లా తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీహాస్టల్‌లో సౌకర్యాలు కల్పించాలి

**- మణుగూరు తహశీల్దార్, ఎంఈవోలకు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



మణుగూరు మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల వసతి గృహాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంఈవో స్వర్ణజ్యోతిలకు వినతిపత్రం అందజేశారు. వసతిగృహాలు పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉన్నాయని, మరుగుదొడ్లు అసౌకర్యంగా ఉన్నాయని అన్ని వసతిసౌకర్యాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## వీఆర్ఏల వారసులకు తక్షణమే ఉద్యోగాలివ్వాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు రెవెన్యూ ఉద్యోగుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



రాష్ట్రప్రభుత్వం 61సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని, ఇతర జిల్లాల నుంచి వచ్చినవారిని సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2014 తర్వాత మృతిచెందిన వీఆర్ఏ వారసులకు కారుణ్యనియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఇతర డిపార్టుమెంట్లకు కేటాయించినవారిని మళ్లీ తిరిగి రెవెన్యూశాఖలోకి తీసుకోవాలని, పోస్టింగ్ ఇవ్వనివారికి వెంటనే పోస్టింగులు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, చైన్‌మెన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- ఘనంగా చాకలిఐలమ్మ జయంతి**

మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలిఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఆర్ఐలు గోపీ, లీలావతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎవరైనా వస్తే వెంటనే తెలియజేయాలి

**- మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



కొత్తగా ఎవరైనా వస్తే వెంటనే వారి వివరాలను తెలియజేయాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలను సందర్శించి గ్రామస్తుల వివరాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొత్తగా గ్రామాల్లో ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలని అన్నారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఎంఈవోగా జి.స్వర్ణజ్యోతి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



మణుగూరు మండల విద్యాశాఖ అధికారిగా గురువారం జి.స్వర్ణజ్యోతి బాధ్యతలు స్వీకరించారు. మణుగూరు జడ్పీ గర్ల్స్ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న స్వర్ణజ్యోతికి మణుగూరు ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. విద్యాశాఖ జారీచేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఆమె మణుగూరు ఎంఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆమెను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పథకాలు అమలుచేయడంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం

**- సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



ప్రజాప్రభుత్వం అని చెప్పకునే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన గురువారం సాంబాయిగూడెం గ్రామంలో గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదని, మహిళలకు రూ.2500 ఇవ్వలేదని అన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలను కల్పించలేదని, సమస్యలపై దృష్టిపెట్టడంలేదన్నారు. సమస్యల పరిష్కారానికి సీపీఎం కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు సత్రపల్లి సాంబశివరావు, దామల్ల లెనిన్‌బాబు, బొల్లం రాజు, సత్తెమ్మ, నర్సమ్మ, సోమిరెడ్డి, సంజయ్‌రెడ్డి, బాబూరావు, సత్యవతి, బట్టా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :*



మణుగూరు మండలంలోని పేరంటాల చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జాలర్లకు అవగాహన కల్పించారు. వరదలు వచ్చినప్పుడు నీటిలో మునిగిపోయిన వారిని ఎలా కాపాడాలనే అంశంపై చెరువులో మత్స్యశాఖ అధికారులు డెమో నిర్వహించి జాలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విధ్యాశాఖ అధికారిగా గడ్డం మంజుల

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గడ్డం మంజుల గురువారం బాధ్య తలు స్వీకరిం చారు. పలువురు ఉపాధ్యా యులు అమెను శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ..తోటి ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## నియోజకవర్గంలో ఐదు గ్రామాలను దత్తత తీసుకొని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



చండ్రుగొండ, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఏడాదికి ఐదు గ్రామాలను దత్తత తీసుకొని వాటిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మీ ఊరికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామంలో గురువారం రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ఏడాది ఐదు గ్రామాలను దత్తత తీసుకొని ఆయా గ్రామాల్లోని మౌలిక సదుపాయాలను కల్పించి ఆ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఐదేళ్ళ కాలంలో 25 గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. చండ్రుగొండ మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకొని అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించాలని ఆయన గ్రామస్తులను కోరారు., ఇందిరమ్మ పతకం కింద గ్రామంలోని అన్ని కుటుంబాలకు ఇళ్ల కావాలని, రహదారులు బాగు చేయాలని, మురుగు కాలువలు నిర్మించాలని గ్రామస్తుడు కమార్ కోరారు. తరచూ విద్యుత్ సౌకర్యానికి అంతరాయం కలుగుతుందని, విద్యుత్ శాఖాధికారులు తమ చరవాణిలు ఎత్తే పరిస్థితిలో లేరని అజ్గర్ చెప్పాడు. గ్రామానికి రాకపోకలు సరిగా లేవని, రహదారులు బాగు చేయాలని, పాఠశాల శిధిలావస్థకు చేరిందని బాగు చేయించాలని రంజాన్ అడిగారు. వైద్య సేవలు సరిగా అందడం లేదని, గ్రామంలో ఇళ్లకు నంబర్లు ఇవ్వడం లేదని, తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని బాద్‌సా కోరారు. గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మిషన్ భగీరథ పథకం ద్వారా పైప్‌లైన్ వేశారని, అవి తమకు ఉపయోగపడటం లేదని, రేషన్ కార్డులు లేవని గ్రామానికి చెందిన యువతి కరీంబీ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మధు, ఎంఈవో సత్యనారాయణ, ఏఈలు పాల్గొన్నారు.

## డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు పర్యటన



కామేపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్దిని నర్సింహారావు తండ్రి మద్దిని అనంతరామయ్య పండితాపురం గ్రామానికి చెందిన జలగం అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం వారి దశదినకర్మలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, బానోత్ నర్సింహానాయక్, మేకపోతుల మహేష్, దరావత్ అనురాధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె ఫతే మహమ్మద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, ఆలోత్ మోహన్, బానోతు చింటు, చింతల వెంకయ్య, పగిడిపల్లి రాములు, అంబడిపూడి సత్యం, గుండ్ల చిరంజీవి, రాయల నాగశంకర్, పుచ్చకాయల అప్పారావు, శీలం పుల్లయ్య, బద్దల శేఖర్, మేకల మహేష్‌బాబు, చల్ల నాగేశ్వరరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి సత్యం, బండి లక్ష్మీనర్సు, చల్ల వీరన్న, బుడిగి శివ, బొమ్మగాని నాగేంద్రబాబు, బొమ్మగాని సైదులు, మామిళ్ళ నాగరాజు, గుండ్ల చిరంజీవి, మోహన్, బాదావత్ నాగరాజు, బుర్ర రాజులు, వల్లకొండ రాములు, చింతల వెంకయ్య, బండి ఉపేందర్, చలాన్ల బ్రహ్మం, రాయల నాగశంకర్, బొమ్మగాని నాగేంద్రబాబు, చల్ల మల్లయ్య, చల్ల నాగరాజు, గట్టికొప్పుల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవాలలో అనుబోస్ విద్యార్థులు




పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన బుధవారం జరిగిన యువజనోత్సవాల్లో అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. పలు విభాగాల్లో పాల్గొని తమ సత్తా చాటారు. వీరిని కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ అభినందించారు. జిల్లాస్థాయితో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొని గెలుపొందాలని, ఆటపాటలతో పాటు చదువులో కూడా రాణించాలని కోరారు. డైరెక్టర్ అవని, ప్రిన్సిపాల్స్ రవికుమార్, సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్నలు పాల్గొన్నారు.

## కలకలం రేపుతోన్న ఆదివాసీ హక్కుల సంఘం లేఖ...

### - మావోయిస్టులకు విరుద్ధంగా వెలిసిన పోస్టర్లు

### - సోషల్ మీడియాలో చెక్కర్లు...

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):
ఆదివాసీ హక్కుల సంఘం పేరుతో గురువారం వెలువడిన లేఖ ఇప్పుడు కొత్తగూడెంలో సంచలనం సృష్టించింది. ఇది సోషల్ మీడియా వేదికగా చెక్కర్లు కొడుతోంది. మావోయిస్టు పార్టీ చేస్తున్న 20 సంవత్సరాల సంబురాలు ఎందుకోసం... ఎవరికోసం అంటూ లేఖలో ప్రస్తావించడం మరింత చర్చకు తెరలేపింది. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఆదివాసీ ప్రజలకు మావోయిస్టులు దూరం చేస్తున్నారని వారు తీవ్రంగా మండిపడ్డారు. అసలు వారు ఎవరి కోసం పనిచేస్తున్నారని, మావోయిస్టుల వల్ల ఎవరికి ఉపయోగం ఉంది, కేవలం వారి స్వప్రయోజనాల కోసమే ఇవన్నీ చేస్తున్నారని ఆ లేఖలో ఘాటుగా మండిపడ్డారు. మా ఆదివాసీ దళిత బిడ్డల బతుకులను ఛిద్రం చేసి చదువులకు, ఉద్యోగాలకు, ఉపాధికి దూరం చేసి ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను మాకు అందకుండా చేసినందుకా సంబురాలు అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. పార్టీలో చేరిన అమాయక ఆదివాసీ బిడ్డల ప్రాణాలు కోల్పోతున్నారని, బడా నాయకులు మాత్రం దర్జాగా సురక్షిత ప్రాంతాల్లో ఉంటూ పోలీసులపై అమాయకులను ఉసిగొల్పి చోద్యం చూస్తున్నారని, అసలు మావోయిస్టుల వల్ల ఇప్పటి వరకు ఆదివాసీ ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదంటూ ఆ లేఖలో ప్రశ్నించారు. నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా సమసమాజాన్ని స్థాపిస్తామని, మీ రాజ్యాంగంలో రాసుకున్నప్పటికీ ఆదివత్య కులాలకు చెందిన వారే మీ పార్టీలో అగ్ర నాయకులుగా చెలామణి అవుతూ మా ఆదివాసీ దళిత బిడ్డలను అణగదొక్కుతూ ఇన్ఫార్మర్ల పేరుతో నీలోఫ ఆడ బిడ్డలను హత్య చేసినందుకా మీ సంబురాలు అంటూ నిలదీశారు. మీ పార్టీలోని ఆదివత్య కులాల అగ్రనాయకుల మధ్య తలెత్తిన విబేధాలను కప్పి పుచ్చుకునేందుకు, మా ఆదివాసీ బిడ్డల ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. ఎందుకు... అంటూ ఆ లేఖలో ప్రస్తావించడంతో ఇప్పుడు అంతటా వైరల్ అయింది. ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పెట్టడంలో అందరూ దీనిగురించే చర్చించుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26 - (ప్రభాతవార్త):



ఆగిఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీ కొట్టడంతో పక్కనే ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలై మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. కొత్తగూడెం మెయిన్ ఆస్పత్రి వద్ద హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న మిద్దె రాము గురువారం తెల్లవారు జామున రామవరంలో ప్రధాన రహదారి పక్కన ఆగి ఫోన్‌లో మాట్లాడుతున్నారు. అక్కడే ఇసుక ట్రాక్టర్ ఆగి ఉంది. ఆ సమయంలో నూజివీడు నుంచి వస్తున్న లారీ వెనుక నుంచి ట్రాక్టర్‌ను ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. పక్కనే ఉన్న మిద్దె రాము ట్రాక్టర్ సందులో ఇరుక్కుపోయాడు. కొద్ది దూరం వరకు ట్రాక్టర్ ట్రాలీ రామును ఈడ్చుకెళ్లింది. తీవ్ర గాయాలపాలైన రామును స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆ సమయంలో సరైన వైద్యం అందించకుండా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో సుమారు గంట తర్వాత మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు రాము మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాము మృతికి పలువురు సంతాపం తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేషనల్ హైవే రోడ్డు విస్తీరణను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 26:
పలిగొండ నుంచి కొత్తగూడెం ఎన్‌హెచ్ 930 పీ నేషనల్ హైవే ద్వారా ఇరువైపుల రోడ్డు విస్తీరణలో ఇండ్లు, భూములను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేషనల్ హైవేలో భాగంగా వై జంక్షన్ ద్వారా టేకులపల్లి నుంచి బోడు వైపు వెళ్ళే దారిలో ఎక్కువ శాతం ఇండ్లను కోల్పోతున్నారని అన్నారు. ఈ క్రమంలో నేషనల్ హైవే అధికారులతో మాట్లాడినట్లు వారు ఉన్నతధికారులతో మాట్లాడి మార్పును చేయలని కోరినట్లు తెలిపారు. నేషనల్ హైవే ద్వారా ఇండ్లు, భూములు కోల్పోయే వారికి న్యాయం జరిగేలా ఉన్నతధికారులతో మాట్లాడుతనని తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



టేకులపల్లి, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 26:
టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ...భూమి కోసం భుక్తి కోసం బానిసల విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ మేరకు కళాశాలలో సమస్యలను అడికి తెలుసుకొని త్వరగా పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ ఆలీ, శంకర్‌రావు, వేణుగోపాల్, శ్రీనివాస్‌రావు, బాబురావు, యాకుబ్, వరలక్ష్మీ, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, రమేష్, రవి, సాంబయ్య, పాల్గొన్నారు.

## ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

ముదిగొండ సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):
తాహశీల్దార్ కార్యాలయంలో గురువారం (చిట్యాల) చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా తాహశీల్దార్ సునిత ఎల్జిబెత్ ఐలమ్మ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాలి చెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, యూడిసి నాగలక్ష్మీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్నకుమార్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, జానీపాషా, రమాదేవి, అబ్బాస్, ఆర్‌ఏ కర్ల, సత్యానందం, ధరణి ఆపరేటర్ ప్రవీణ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## ఐలమ్మ ఆశయాలను నెరవేరుద్దాం : ఎమ్మెల్యే





*సత్తుపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:* పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 192వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, పట్టణ రజక సంఘం అధ్యక్షులు వీరువాడ నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మరియు వేంసూరు రోడ్డులో గల దోబిఘాట్‌లో ఉన్న ఐలమ్మ విగ్రహాలకు పైన తెలిపిన నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. మట్టారాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు హాజరై

విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల కోసం పోరాటాల స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వణిత చాకలి ఐలమ్మ అని, ఆమె స్ఫూర్తితో మహిళాలోకమంతా ముందుకు సాగాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనునిత్యం పని చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు దుస్సా వెంకటేశర్లు, సీపీఐ, సిపిఎం నాయకులు దండు ఆదినాయణ, పాండు, పిడిఎస్ నాయకులు శరత్, ఆర్టీసీ యూనియన్ నాయకులు మల్లిఖార్జున్, రజక సంఘం నాయకులు టోపి శ్రీను, పంతంగి నర్సింహారావు, బలుసుపాటి ధను, పిఎల్ ప్రసాద్, సుబ్బారావు, సుదర్శన్, పింగలి శామ్యుల్, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**గంగారంలో ఐలమ్మ జయంతి వేడుకలు :**

మండల పరిధిలోని గంగారంలో ఉన్నటువంటి చాకలి ఐలమ్మ భవనం వద్ద ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి మాజీ వైస్ ఎంపిపి దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ రాష్ట్రంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వణిత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. గంగారం గ్రామంలో రజకుల ఆత్మ గౌరవం కోసం ప్రముఖ వ్యాపార వేత్త, మండల యువన కాంగ్రెస్‌న ఆయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి, (మధుబాబు) ఆధ్వర్యంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో ఐలమ్మ భవనం నిర్మించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదే విధంగా హైదబాదు నడిఒడ్డున ఉన్నటువంటి మహిళా యూనివర్సిటికీ చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిట్టి నాయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలిగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, రమేష్, రాంబాబు, కన్నారావు, రమేష్ తదితరులతో పాటు గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు పలువురు హాజరైన వారిలో ఉన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

### డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టియుసి నేత క్రాంతికుమార్



*సత్తుపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:* కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జేవీఆర్ సిహెచ్‌పి, జేవీఆర్ డిస్పెన్సరీలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, పివిఎన్ కాలనీ (సింగరేణి కాలనీ)లోని మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనల మేరకు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డికి గురువారం వినతిపత్రం అ ందజేయడం జరిగింది. సత్తుపల్లి నుండి సుమారు 12 మిలియన్ టన్నుల (12.4) బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారానికై త్వరగా జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభించాలని, జేవీఆర్ ఓసీ, జేవీఆర్ పిహెచ్‌పి, కిష్టారం ఓసీ ఉద్యోగులకు ఇన్సంటివ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3500 మంది ఉద్యోగుల కుటుంబాలు, భూ నిర్వాసితుల కుటుంబాలు ఆరోగ్య విషయమై జేవీఆర్ డిస్పెన్సరిని అన్ని వసతులతో ఏరియా ఆస్పత్రిగా ఆధునీకరించాలని, పీవిఎన్ కాలనీ ప్రారంభించి దాదాపు 3 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ

కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, సూపర్ బజార్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటికి వెళ్లే రోడ్డు మార్గం పక్కన శ్మశాన వాటికికు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, పిఎన్ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటం వల్ల భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చె క్ పోస్టు ఏర్పాటు చేయాలని, సత్తుపల్లి వై జంక్షన్ వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై జంక్షన్ నుండి జేవీఆర్ ఓపెన్ కాస్టు వరకు సెంట్రల్ లైటింగ్‌తో కూడిన డబుల్ రోడ్డు వేయించాలని తదిర సమస్యతో కూడిన వినతిపత్రాన్ని ఐఎ న్‌టియుసి నాయకులతో కలిసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డికి అందజేయడం జరిగింది. పై సమస్యలకు సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ త్వరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తానని డైరెక్టర్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎ న్‌టియుసి బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రసాద్, కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ, జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ రామారావు, జేవీఆర్ సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఆ సంఘం నాయకులు అశోక్, ఆర్ శ్రీనాథ్, రామచందర్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఇఓగా పి ప్రసాదరావు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 26*

*ప్రభాతవార్త:* అశ్వారావుపేట మండల విద్యాశాఖ అధికారిగా పి ప్రసాదరావు బాధ్యతలు చేపట్టారు. ఈ నేపధ్యంలో గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రశస్థ యాప్‌పై శిక్షణా కార్యక్రమంలో ఎంఇఓ పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు సంబంధించి యాప్‌పై ఈ శిక్షణను ఐఆర్‌పిల పర్యవేక్షణలో జరిగింది. కాగా ముందుగా చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పంచారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఇఓను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు హరిత, వీరేశ్వర్, వెంకయ్య, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, సిసిఓ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఐఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### ప్రశస్థ యాప్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ



*దమ్మపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:* ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులను స్క్రీనింగ్ ద్వారా గుర్తించి వారికి అనుకూలమైన విద్యాబోధన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశస్థ యాప్ నిర్వహణపై గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 2రోజుల శిక్షణ కార్యక్రమంను ఎంఇఓ కీసరి లక్ష్మి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ యాప్‌ద్వారా దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారికి స్క్రీనింగ్ ద్వారా



పరిశీలించడం జరుగుతుందని అన్నారు. మండల ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, కనకదుర్గలు రీసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కావల్సిన వివిధ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రక్షణ కవచ్ శిక్షణలో పాల్గొన్న దమ్మపేట గీత కార్మికులు

*దమ్మపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:* ఎక్సైజ్‌శాఖ, బిసి వెల్ఫేర్ సొసైటీల ఆధ్వర్యంలో 2వ విడత గీత కార్మికులకు నిర్వహించిన కాటమయ్య రక్షా కవచ్ శిక్షణా కార్యక్రమంలో దమ్మపేట గీత కార్మిక సొసైటీ సభ్యులు 26 మంది పాల్గొన్నారు. అశ్వారావుపేట కేంద్రంగా జరిగిన ఈ శిక్షణలో రక్ష కవచ్ కోఆర్డినేటర్





ఆలూరి కోటయ్య, గుణకంటి కృష్ణ, అబ్బగాని కోటయ్యలు పాల్గొని అవగాహన కల్పించారు. కాగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్యక్రమాన్ని సందర్శించి రక్ష కవచ్ మోకును స్వయంగా పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై సమావేశంలో మాట్లాడారు. ఈక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి, ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరావులు మాట్లాడుతూ గీత కార్మికులు చెట్లు ఎక్కి దిగే క్రమంలో జరుగు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షా కవచ్ సేఫ్టీ మోకుని తయారు చేసిందని అన్నారు. చెట్టు ఎక్కిన గీత కార్మికుడికి గుండెపోటు, కళ్లు తిరిగిన, పక్షవాతం వచ్చిన, మూర్ఛ వచ్చిన పడిపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు గీత కార్మికుడిని కిందపడకుండా 3200ల కేజీల బరువు ఆపేగల సేఫ్టీ బెల్టు, తాడు ద్వారా గీత కార్మికుడని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట గీత కార్మికులు బంధం చెన్నారావు, పానుగంటి రామారావు, పర్సా నాగయ్య, మట్టా సత్యనారాయణ, కొనకళ్ళ సత్యనారాయణ, యార్లగడ్డ ఆంజనేయులు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కట్టా ప్రసాద్, కొండలరావు, ఏసుబాబు, ఆదినారాయణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ రజాకార్లకు ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ





**కారేపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** ఆనాడు నిరంకుశ రజాకార్ల ఆగడాలను ఎదిరించి వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జూపల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలమ్మ జూపల్లి కృష్ణాలు మాట్లాడుతూ... భూమి కొరకు విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో ఎదిరించిన వీరవనిత అని కొనియాడారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూరు దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దోమ్ముఖ్‌లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైరశాలిగా పేరు గాంచిందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు వెట్టి చాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల నాగేశ్వరరావు, జూపల్లి నాగేశ్వరరావు, తుపాకుల దరువులు, తాళ్లూరు జానకిరాములు, చెరుకూరి వీరభద్రం, గోకినపల్లి నాగరాజు, మల్లెల నాగేశ్వరరావు, తాళ్ళూరి ప్రభాకర్‌రావు, కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి తిరు, మేదరి టోనీ, సురేందర్ మనీయర్, ఎండి అనీఫ్, చెవుల చందు, రాములు, గంగరబోయిన మురళి, ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి ప్రదర్శన క్షేత్రం పరిశీలన



**కారేపల్లి,సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** మండలంలోని పేరేపల్లి గ్రామంలో వేద సీడ్స్ వారి ప్లాటినం పత్తి రకం ప్రదర్శన క్షేత్రం స్థానిక రైతు పోట్ల వెంకటేశ్వర్లు పత్తి చేనులో కంపెనీ యాజమాన్యంతో నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి సుమారు 650మంది రైతులతో, స్థానిక డీలర్లు డిస్ట్రిబ్యూటర్లతో ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కంపెనీ జనరల్ మేనేజర్ జి మనోహర్‌రెడ్డి రైతులకు తగు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ప్లాటినం పత్తి చీడపీడలను గులాబీ రంగు పురుగుల్ని తట్టుకొని కాయలు లావుడా ఉండి పత్తి తీయటం కూలీలకు చాలా సులువుగా ఉంటుందన్నారు. ఈ రకం చెట్టుకి 90 నుండి 110 కాయల వరకు వస్తున్నాయన్నారు. సుమారు పతినత ఎకరానికి 12 నుంచి 16క్వింటాలు దిగుబడి వస్తుందని ధీమావ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా వైరా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కరుణశ్రీ పాల్గొని మాట్లాడుతూ.... రైతులకు పంటల సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపి, వేద సీడ్స్ ప్లాటినం రకం పత్తి విత్తనాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు నాటిన విధానం, వాటికి వాడిన మందులు గురించి అడగగా రైతులు వేద సీడ్స్ ప్లాటినం పత్తి విత్తనాలపై సంతృప్తి వ్యక్తం చేసి గత సంవత్సరం కూడా ఇదే రకం పతినత విత్తనాన్ని వాడినట్లు ఏడిఏ కరుణశ్రీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల వ్యవసాయ అధికారి బి అశోక్, ఏఈవో నరేష్, డిస్ట్రిబ్యూటర్లు నారాయణ, దాసులా హూటి, కాటేపల్లి కార్తీక్, పుట్టా నాగేశ్వరరావు, తోటకూరి రమేష్‌తో పాటు సింగరేణి మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, కంపెనీ ప్రతినిధులు ఆర్ఎంజి నర్సింగరావు, ఏరియా మేనేజర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, జె మోహనాచారి, ఎస్ బానుకిరణ్, ఎస్ సామ్య, కే నాగేశ్వరరావు, ఆర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలు సద్వినియోగం చేసుకోవాలి...

## ధరణిలో నమోదు ప్రక్రియ ద్వారానే రుణాలు





**కారేపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** బ్యాంకు సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డీసీసీబీ మేనేజర్ బాల రవికుమార్‌లు గురవారం పేర్కొన్నారు. కారేపల్లి సొసైటీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.... సొసైటీలో 1310మంది రైతులకు రూ. 5.13కోట్లు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, వారిలో 828మంది రైతులకు రూ. 3.84కోట్లు తిరిగి రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు. రుణాలను ధరణి నమోదు ప్రక్రియ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మల్టీ బ్యాంకులలో రుణాలు ఉన్న రైతులు ఒకే బ్యాంకులో రుణాలు ఉండేలా చూసుకోవాలని, దాని ద్వారా రైతు చెల్లించిన 7శాతం వడ్డీలో 3శాతం వడ్డీ రాయితీ వస్తుందని తెలిపారు. బ్యాంకులు రైతుల పొదుపు ఖాతాలు స్తంభింపచేయటం వంటి చర్యలు చేయకుండా ఉంటారన్నారు. ఒకే బ్యాంకులో రుణాలు పొందిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు అందించటం జరుగుతుందని తెలిపారు. సొసైటీలోని రైతులకు మరింత రుణ సౌకర్యం కల్పించటానికి డీసీసీబీ నిధులు మంజూరు చేసిందని వాటిని సొసైటీ పాలకవర్గం తీర్మానం ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. రెన్యూవల్ చేసుకుంటేనే రుణమాఫీ సైతం రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొలున్ల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**కొణిజర్ల, ,సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొణిజర్లలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారితో పాటు పలు అధికారులు పాల్గొని వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ చరిత్రలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరనారీ, ధైర్యశాలి అయిన చాకలి ఐలమ్మ త్యాగం మరువలేనిదని వారు ఆమె పోరాటాలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# బాధిత కుటుంబానికి అజ్మీరా వీరన్న ఆర్థిక సాయం



**కారేపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** కారేపల్లి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయితీకి చెందిన చింత సుదర్శన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, దశదిన కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్‌ల అనుచరుడు అజ్మీరా వీరన్న ఆ కుటుంబానికి రూ. 5వేలను గ్రామంలోని పెద్ద మనుషులు, యూత్ సభ్యులతో కలిసి నగదును అందజేశారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ అజ్మీరా అరుణ, నరేష్‌ల వైద్య ఖర్చుల నిమిత్తం వారికి రూ. 5వేలను హాస్పిటల్‌లో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ కరణ్‌సింగ్, అజ్మీరా నరేష్, భూక్యా రాంకీ, భూక్యా రవి, గ్రామ పెద్దలు విష్ణు, భద్రం, సూర్యం, అశోక్, సత్యం, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కులగణనతోనే రాష్ట్ర బీసీలకు న్యాయం చేయాలి....

## బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు గౌసుద్దీన్



**కారేపల్లి,సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** కుల గణనతోనే రాష్ట్రంలోని బీసీలకు న్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం బిబీసీ కులగణన చేపట్టడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలలో కొన్ని స్థానాలు బీసీలకు కేటాయించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో బీసీలకే రిజర్వేషన్ కల్పించాలని, తద్వారా బీసీలకు న్యాయం చేసినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ ఉప సర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, ఖలీలుల్లాఖాన్, సద్దాం, ఫిరోజ్, దివ్యాంగుల సంఘం నేత కొణిదెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగోపతిలో ఆరోగ్య పరీక్షలు



**కొణిజర్ల, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :** మండలంలోని పెద్దగోపతి గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లకు ఆరోగ్య సంరక్షణలో భాగంగా పెద్ద గోపతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ ఉద్యోగులను మాతృసంస్థకు తీసుకురావడం చారిత్రాత్మక విజయం

### - ఒగ్గుల వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు

*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గృహ నిర్మాణశాఖ ఉద్యోగులను మాతృ సంస్థకు తీసుకువస్తామని ఇచ్చిన హామీ మేరకు గురువారం ఉత్తర్వులు జారీచేసిందని ఆ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2016లో గృహనిర్మాణ కార్పోరేషన్‌ను నిర్దాక్షిణంగా రద్దు చేసి, అందులో పనిచేసే ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందని, గత 8 సంవత్సరాల నుండి వేరేశాఖల్లో పనిచేస్తూ మానసికంగా కృంగిపోయారని, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గుల వెంకట్రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు తిరిగి మాతృసంస్థకు తీసుకురావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, గృహ నిర్మాణశాఖ మంత్రికి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అధ్యక్షులు గద్వా రవీందర్‌రెడ్డి, కార్యదర్శి రఘువీర్, జాయింట్ సెక్రటరీ వెంకయ్య, ఆంజనేయులు, సామర్తి అనిల్‌కుమార్ రెడ్డిల హర్షం వ్యక్తం చేశారు.

## వియం.బంజర్‌లో ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు



*పెనుబల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

మండల కేంద్రమైన వియం. బంజర్ సెంటర్ నందు గురువారం వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌ఓ గంటా ప్రతాప్, ఎంఈఓ సత్యనారాయణ తదితరులు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంతంగి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో తహశీల్దార్, ఎంఈఓలు మాట్లాడుతూ అలనాటి త్యాగ ధీరత్వం కలిగిన మహిళ ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, రజక సంఘం మండల నాయకులు రేగుమడి అప్పయ్య, దేవరకొండ వెంకట్రావు, కావేటి సత్యనారాయణ, భోగి నరసింహ, భోగి మోహన్‌రావు, రాగల రాధమ్మ, రేగళ్ళ సావిత్రి, గుడిపల్లి లక్ష్మీ, పంతంగి లక్ష్మి, రేగుల వెంకటేశ్వరరావు, కనితల నరేంద్ర, కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చెన్నారావు, బిఆర్ఎస్ నాయకులు వంగా గిరిజాపతిరావు, మల్లెల శ్రీనివాసరావు, సిపిఎం నాయకుల గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, చలమాల నరసింహారావు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, హమాలీ యూనియన్ నాయకులు మిద్దే స్వామి, అన్నపురెడ్డి లక్ష్మయ్య, కె. ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త:*





మండల కేంద్రమైన సత్తుపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం... పట్టణంలోని ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను కోర్టు సమీపంలోకి రాగానే లారీ ఢీ కొట్టంతో ద్వారకాపూరికి చెందిన యు. కొండయ్య మరియు లంకపల్లికి చెందిన జి. ఇజ్రాయిల్‌కు గాయాలవగా వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స అందిస్తున్నారు.

## పాఠశాల క్రీడల్లో జిల్లా స్థాయికి చేరిన యూనివర్సల్ విద్యార్థులు



*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

గత రెండు రోజులుగా డాన్‌బాస్కో పాఠశాలలో జరిగిన నాలుగు మండలం జోనల్ స్థాయి గేమ్స్‌లో యూనివర్సల్ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఆర్. జీగీష, ఎన్. భార్గవి, కె. గౌతమి, పి. అనుశ్రీ, వి.కీర్తి, డి. హరిదీప్, ఎన్.అఖిల్, డి. హరిదీప్ తదితరులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీసోఫియా, ఇంఛార్జి ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## అంగన్‌వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు



*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పిల్లలకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహార లోపం ఉన్న వారికి రక్తహీనత పరీక్షలు, ఎత్తు, బరువులు పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రోజా కుమారి, సత్యవతి, హరీష్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ నేటి యువతకు ఆదర్శం



*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ప్రతిభ అమోఘం అని, నాటి దొరలను గడియలకే పరిమితం చేసిన వీరనారి ఐలమ్మను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంకు చెందిన నాయకురాలు అని, ఆమె ఆనాడు స్వాతంత్ర్య సంగ్రామంతో పాటు దొరలను గడగడ లాడించిన వీరవనిత అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సిబ్బంది అందరితో నివాళులర్పించే కార్యక్రమానికి ఎంపిడిఓ శ్రీకారం చుట్టారు. ఆమె మనుమరాలికి ఇటీవల ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ కొండపల్లి శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ వాణిశ్రీ, మధుకర్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది, ఆపరేటర్లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం -నింధితుడిపై పోక్సోకేసు

**సత్తుపల్లి:** పట్టణంలో ఓ చిన్నారిపై వరుసకు బాబాయి షేక్. పాషామియా అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించడంతో కుటుంబీకులు గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు పోలీసులు షేక్. పాషా మియాపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి నింధితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా ఉంగరాల





*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

తల్లాడ మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా ఉంగరాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి గోపాలకృష్ణ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు యనమద్ది వెంకటేశ్వర్లు (వైవి) వెల్లడించారు. తల్లాడలో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అసోసియేట్ అధ్యక్షుడిగా సైదులు, ఉపాధ్యక్షులుగా వై. రామిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా బి. శారదాదేవి, కార్యదర్శిగా జి. బలరామ్‌రెడ్డి, జి. సరోజిని, గౌరవ అధ్యక్షులుగా కె. భాస్కర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దగ్గుల కమలాకర్‌రెడ్డి, రఫీకపాషా, పోలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలి

### - వైరా జోనల్ కమిటీ చైర్మన్ పారుపల్లి ప్రసూన



*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని వైరా జోనల్ కమిటీ చైర్మన్ పారుపల్లి ప్రసూన అన్నారు. రెండు రోజుల నుండి నాలుగు మండలాల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా నాలుగు మండలాల విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని క్రీడాకారులు నేటి ఓటమిని రేపటి గెలుపుగా భావించి క్రీడల్లో పాల్గొంటే రాణిస్తారని, విద్యార్థులకు చదువెంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అనేది గుర్తుంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడల విజయవంతంలో కీలకంగా వ్యవహరించిన పిడిలను ఆమె అభినందించారు.

## యరమల కృష్ణారెడ్డికి మృతికి సంతాపం



*తల్లాడ, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త*

విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన యరమల కృష్ణారెడ్డిని వెంగన్నపేట మాజీ సర్పంచ్ అనుమోలు బుద్ధిసాగర్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నం కోటిరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్, దీవెల బాబు, రావూరి రవిప్రసాద్, పోతురాజు కోటయ్య నివాళులర్పించారు. ఆయన మరణం ముద్దునూరుకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘర్షణలకు కారణమైన యూట్యూబర్ వ్యాఖ్యలు

**-రెండు వర్గాలుగా విడిపోయిన గ్రామస్తులు**

**-గ్రామంలో శాంతియుతంగా ఉండండి-ఖమ్మం రూరల్ ఏసిపి వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

ఇటీవల వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఒక యూట్యూబర్ చేసిన వ్యాఖ్యానాల వీడియో క్లిప్పింగ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రెండు వర్గాల మధ్యన విభేదాలు నెలకొని పరస్పరం ధూషించుకున్న సంఘటన చెరువుమాధారం గ్రామంలో చోటు చేసుకుంది. దీంతో గ్రామంలో రెండు వర్గాల మధ్యన ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒక వర్గం వారి అంత్యక్రియల కార్యక్రమంకు దూరంగా ఉండాలని మరొక వర్గం తీర్మానించుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎదుటి వర్గం తమ వ్యవసాయ పనులకు ఆవర్గం





వారిని రానివ్వకూదని తీర్మానించుకున్నట్లు తెల్సింది. ఈ విషయం చిలికి చిలికి గాలివానగా మారి గ్రామంలో కొంత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తమ వర్గాల వారిని ఎదుటి వర్గాల వారు కించపర్చి ధూషించారని ఎవ్వరికి వారు భావించి పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో నేలకొండపల్లి పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారిని గురువారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు పిలిపించి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఖమ్మం రూరల్ ఏసిపి బి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణంను నెలకొల్పాలని, పరస్పరం సహకరించుకుంటూ జీవనం సాగించాలని ఆయనచెప్పారు. ఎవ్వరు ఎటువంటి అపోహలకు గురికావద్దని ఆయన సూచించారు. గ్రామాలలో అశాంతి కార్యక్రమాలకు కొంతమేర మధ్యం కారణమౌతుందని, దాన్ని నివారించేందుకు సంభందిత అధికారులతో చర్చిస్తామని ఆయన తెలిపారు. ఈ కారక్యక్రమంలో కూసుమంచి సిఐ టి.సంజీవ్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మండల బిజేపి అధ్యక్షుడుగా పాగర్తి సుధాకర్ ఎన్నిక

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడుగా పాగర్తి సుధాకర్ ఎన్నికైనారు. నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ సమావేశం తాజా మాజీ అధ్యక్షుడు మన్నె కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల బిజేపి అధ్యక్ష పదవికి పాగర్తి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తూ తీర్మానించారు. అనంతరం మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ నియామకపత్రంను అందచేసారు. ఇప్పటి వరకు మండల బిజేపి ప్రధాన కార్యదర్శిగా పాగర్తి సుధాకర్ బాధ్యతలు నిర్వహిస్తుస్తోన్నారు. ఈ సందర్భంగా మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల బిజేపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, తాజామాజీ మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాట నిలబెట్టుకున్న అన్నం శ్రీనివాసరావు

**-మతిస్థిమితం లేని వ్యక్తిని ఆరోగ్యవంతుడిగా తీర్చిదిద్దిన 'అన్నం'**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

అన్నమాట ప్రకారం అన్నం సేవా ట్రస్టు నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు మాట నిలబెట్టుకున్నారు. మతిస్థిమితం లేని వ్యక్తిని తమతో ఖమ్మంలోని తమ ట్రస్టుకు తీసుకుపోయి సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని పరిపూర్ణవంతమైన ఆరోగ్యవంతుడిగా తీర్చిదిద్ది గురువారం నేలకొండపల్లి పిఎస్ఆర్ సెంటర్ నందు అధికారులు, ప్రజలు, మీడియా సమక్షంలో ఆరోగ్యవంతుడైన జెర్రిపోతుల నాగేశ్వరరావును కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత మార్చి 26వ తేదీన 'మతిస్థిమితలేని' వ్యక్తిని అక్కున చేర్చుకున్న 'అన్నం సేవా ట్రస్టు' అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. మతిస్థిమితం లేని సదరు వ్యక్తిని పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా చేసేందుకు అన్నం సేవా ట్రస్టు నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు దాదాపు ఆరు నెలల కాలం పట్టింది. ఆరోగ్యవంతుడైన ఆవ్యక్తిని అన్నం శ్రీనివాసరావు





వివరాలు అడగగా తనది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కొమరోలు మండలం లోని వట్టివేపమానిపల్లె గ్రామమని, భార్య, కుమారులు ఉన్నారని ఆయన చెప్పారు. ఈ సమాచారం మేరకు జెర్రిపోతుల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకుఅన్నం శ్రీనివాసరావు సమాచారం ఇవ్వగా వారు ఖమ్మం లోని అన్నం సేవా ట్రస్టుకు వచ్చారు. అన్నమాట ప్రకారం జెర్రిపోతుల నాగేశ్వరరావును వారి కుటుంబ సభ్యులకు అన్నం శ్రీనివాసరావు నేలకొండపల్లి పిఎస్ఆర్ సెంటర్ నందు అప్పగించారు. గ్రామంకు చెందిన సిపిఎం మండల నాయకుడు ఏటుకూరి రామారావు సదరు జెర్రిపోతుల నాగేశ్వరరావుకు పూలమాల వేసి నూతన వస్త్రాలను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అన్నం సేవా ట్రస్టు నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరు భావించాలని, మతిస్థిమితం లేని వ్యక్తులు ఎవ్వరైనా కన్పిస్తే వారి సమాచారం తమ ట్రస్టుకు తెలియజేయాలని ఆయన చెప్పారు. అన్నం శ్రీనివాసరావు బ్రతికి ఉన్నంత కాలం సమాజసేవకే అంకితం అవుతాడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎమ్మార్వైలు రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, ఏఎస్సై కోడెత్రాచు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, అబ్దుల్, పర్చా కృష్ణారావు, కడియాల నరేష్, షేక్.దాదామియా, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మానవత్వం చూపిన సామాజిక కార్యకర్త ఆదర్ల శంకర్

*కామేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

కొత్తగూడెం గ్రామానికి చెందిన వృద్దులు పొన్నం తులసిరామ్ అతని భార్య కళావతి గురువారం ఉదయం కొత్తగూడెం నుండి ద్విచక్ర వాహనంపై టేకులపల్లి చేరుకుని ఎమ్మార్వో కార్యాలయంలో వారి పని చూసుకుని కూతురు ఖమనమంలో ఉండగా కూతురు వద్దకు వెలుతుండగా కామేపల్లి మండలం తాళ్ళగూడెం సమీపంలో కళావతి చీర కొంగు వెనక చక్రంలో పడి చుట్టుకోవడంతో ఎక్సెల్‌బండి అదుపుతప్పి ఇద్దరు క్రింద పడిపోయారు. కారేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త ఆదెర్ల శంకర్ ఖమ్మం నుండి కారేపల్లి వెలుతున్న క్రమంలో తన కనళ్ళ ముందె ఈ సంఘంటన జరగడతో సామాజిక ససేవకుడు శంకర్ కింతపడిన వారిని ఓదార్చాడు. కళావతి తలకు పెద్ద గాయం కాగా భర్త సీతారాంకు స్వల్ప గాయాలైయ్యాయి. సేవకుడు శంకర్ వెంటనే 108కి ఫోన్ చేసి వారిని ధైర్యంగా ఉండాలని ఆ వృద్దులను కోరారు. తను మాటలతో మనోధైర్యం నింపాడు. 108 వాహనం 20నిమిషాలలో చేరుకోగా వారిద్దరిని 108లో ఖమ్మం ఆస్పత్రికి పంపించి సామాజిక సేవకుడు, న్యూ లైఫ్ తియలాజికల్ మధర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డు గ్రహిత ఆదెరన్ల శంకర్ మానవత్వం చాటుకున్నాడు.





## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

తెలంగాణ వీరనారి చాకరలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ



జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడతూ భూమి కోసం, భుక్తి కోసం అణగారి వర్గాల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటాలు నిర్వహించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, బిజేపి జిల్లా నాయకుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, వీరబాబు, గోపి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా సర్వేను సమగ్రంగా చేయండి.... ఓటర్ల జాబితాలో లోపాలు ఉండొద్దు....

*కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

ఇంటింటా సర్వేను సమగ్రంగా చేయాలని తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్ బిఎల్‌వోలను కోరారు.కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ఇంటింటా సర్వే,ఓటరన్ల జాబితా పై నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే నిర్వహించాలని, ఎటువంటి లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అర్హులైన వారు ఓట హక్కును పొందేందుకు దరఖాస్తులను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ



తహాశీల్దార్ రఫీ, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ సక్రు నాయక్, సీనియర్ అసిస్టెంట్ జి.జ్యోతి, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం





## కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

### వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మహానీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మన ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని కాని ఆ దిశగా పనిచేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు. మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశం అతి గొప్ప దేశమని ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని కుల,మత,ప్రాంత,వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని,మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటి అధ్యక్షురాలు కె.శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బిసి సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లు గీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బిసి సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రాంమూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా.బి.వి.రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 – ప్రభాతవార్త:**

బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానంపై ఐటీడీఏ సమావేశ మందిరంలో అధికారులతో ఆయన సమీక్షించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోని డంపింగ్ యారునడల్లో బయోమైనింగ్ విధానంలో చెత్తను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డులో భారీగా పెరిగిపోయిన చెత్తను మిషన్ల ద్వారా శుద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు లాంటివి ప్లాస్టిక్ మెటీరియల్ లోను రీసైక్లింగ్ చేయగలిగినవి, రీసైక్లింగ్ చేయలేనివి వివిధ దశల్లో బయటకు వస్తాయని, గ్లాస్‌ను కూడా పెర్నెస్ వేసి రీ సైక్లింగ్ చేసి అన్ని వేరువేరు చేయగా వచ్చిన మెటీరియల్‌ను వర్మీ కంపోస్టుగా మార్చగలిగితే మ్యాన్యుర్‌ను పార్కుల్లో మొక్కలకు, డీవైడర్‌లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్‌రావు, మధు, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి రవీందర్, నాలుగు మున్సిపాలిటీ కమీషనర్లు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థినికి పీవో అభినందన, ఆర్థిక సహాయం

**భద్రాచలం ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న తెలంగాణ గిరిజన సంక్షేమ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల(బాలికలు) దమ్మపేట మండలం గండుగులపల్లిలో ఆరవ తగరతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివిన విద్యార్థిని లా సెట్ ఎంట్రెన్స్ రాసి అత్యుత్తమ ర్యాంకుతో ఎల్‌ఎల్‌బిలో సీట్ సంపాదించి తోటి విద్యార్థినీలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకులుగా నిలవడం చాలా సంతోషమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం తన చాంబర్‌లో దమ్మపేట మండలం జగ్గారం గ్రామానికి చెందిన మడవి దయానా ఎల్‌ఎల్‌బి లా సెట్ ఎంట్రన్స్ రాసి 3500 ర్యాంకు సాధించి, హైదరాబాదులోని మహాత్మా గాంధీ లా కాలేజీలో సీటు సంపాదించిందని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల గండుగులపల్లిలో ఇంటర్మీడియట్ వరకు చచదివి ఎల్‌ఎల్‌బి చేయడానికి లా సెట్ ఎంట్రెన్స్ రాసిందని, ప్రస్తుతం ఆమె ఐదు సంవ్సతరాల ఎల్‌ఎల్‌బి కోర్సు చేస్తున్నదని, దానికి ప్రోత్సాహంగా ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి రూ.36వేలు ఆమెకు తల్లి సమక్షంలో అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఆమెను అభినందిస్తూ లా కోర్సుతో పాటు పై చదువులు కూడా చదివి ఉత్తమమైన ర్యాంకులతో పాసై ప్రత్యేక హోదా గల ఉద్యోగం సంపాదించి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు, మీ గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, విద్యార్థిని తల్లి సుజాత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి పట్టణమంతా రామనామస్మరణ వినిపించేలా చర్యలు

### -ప్రత్యేక చర్యలు చేపట్టిన భద్రాద్రి దేవస్థాన ఈవో రమాదేవి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణమంతా శ్రీరామనామస్మరణ వినిపించేలా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం దేవస్థానం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు, కూనవరం రోడ్డులోని డిగ్రీ కళాశాల వరకు మైక్‌సెట్‌లను సిబ్బంది అమర్చారు. ఇది వరకు భద్రాచలం దేవస్థానానికి వెళ్ళే ఆర్చీ ద్వారంనికి ఎదురుగా బస్సుల్లో నుంచి దిగే భక్తులకు భద్రాద్రి ఆధ్యాత్మిక శోభ కనిపించేలా... వినిపించేలా, దేవస్థానం ఆవరణం, పరిసర వీధులకు మాత్రమే పరిమితమైన ఈ మైక్‌లు నేడు భద్రాచలం పట్టణం మొత్తం అమర్చేలా కార్యనిర్వహణాధికారులు కసరత్తులు చేశారు. దీంతో పట్టణంలోని ప్రజలందరూ నిత్యం శ్రీరామ నామస్మరణ జపించేలా, శ్రీరాముని సేవలో తరించేందుకు దోహదపడేందుకు ఈ మొక్‌సెట్‌లు ఎంతోగాని తోడ్పడతాయని పట్టణవాసులు, శ్రీరామభక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.

## అనాథ శరణాలయంలో సీమంతాలు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 – ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ ఆధ్వర్యంలో స్నేహలత సంధ్యలత అనాథ శరణాలయంలో పోషణ అభియాన్ మాసాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీడీపీవో విజయకుమారి పాల్గొని ఎనిమిది మంది గర్భిణీలకు సీమంతాలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. దేశ వ్యాప్తంగా పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే





పోషకాహారాన్ని ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. గర్భిణీలు మంచి ఆహారం తీసుకొని పోషకాలు కలిగిన బిడ్డకు జన్మనివ్వాలని అన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు చేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు ఉమాదేవి, సీత, వెంకటరమణ, అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు గోనె మణి, ప్రమీల, రజిత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమయాల్లో రక్షణ కొరకు అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గోదావరి వరద ప్రభావిత ముంపు ప్రాంతాలలో రక్షణ కొరకు తెప్పలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. మండల పరిదిలోని అచ్యుతాపురం సమీపంలోని గంగోలు చెరువు వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బూర్గంపహాడ్, భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, మండలాలకు చెందిన తహసిల్దార్‌లు ఎంపీడీవోలు, పలువురు అధికారులు మత్స్యసంఘాల అధ్యక్షుల సమక్షంలో వరద ప్రమాదాలు సంబవించినప్పుడు తెప్పలపై వెళ్ళి రక్షించే విధానాన్ని ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు ఎన్.కోటేశ్వరరావు, బీ.భార్గవ్, సాయికుమార్, ఎం.మంగరాజు, మత్స్యసంఘం అధ్యక్షుడు యంబడి అర్జున్‌రావు, కోలా శ్రీనివాస్, ప్రభాకర్, పలువురు రెవెన్యూ, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో శ్రీరాముని పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారి పునర్వసు కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున స్వామి వారి కళ్యాణం పర్ణశాలలో నిర్వహిస్తుంటారు. కాగా ఆలయంలో ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, యాత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతదారణ, స్వామి వారి ప్రవరలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, మధుపరకాలు, జిలకర్రబెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, వేదాశీర్వచనం, మంగళహారతి, విశేష ప్రసాద నివేదన తదితర కార్యక్రమాలను ఆలయ వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. స్వామి వారి పునర్వసు కళ్యాణాన్ని తిలకించేందుకు పర్ణశాలకు వచ్చే యాత్రికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకుడు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, భార్గవాచార్యులు, పలువురు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమై స్వామి వారికి అభిషేకములు, నూతన వస్త్రాలంకరణ, కాగడ హారతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీటివి రమణారావు, కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, కెల్లా వేణుగోపాల్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, అశోక్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ 50 వసంతాలు పోస్టర్ ఆవిష్కరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా 50 వసంతాల పోస్టర్‌ను మండల కేంద్రంలో మాజీ పీడీఎస్‌యూ నాయకుడు బ్రహ్మారెడ్డితో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పీడీఎస్‌యూ సంస్థ ఎంతోమంది ప్రగతిశీలన, అనేకమంది విద్యార్థులను ప్రగతిశీల వాదుల సరైన మార్గం చూపుతారని అందులో భాగంగానే ప్రగతిశీల పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, నాయకులు కే.వంశీ, మాధురి, కే.జోషణ, జీ.అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి వితరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండలంలోని బత్తులనగర్ గ్రామంలో ఇటీవల షాట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న అన్ని సామాన్లు కాలిపోయాయి. టీటీఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ చౌహన్ ఆధ్వర్యంలో వారికి సహాయంగా కిరాణా సరుకులు, బట్టలు, రూ.5వేలను అదించారు. కార్యక్రమంలో బూర్గంపహాడ్ మాల వమానాడు మండల అధ్యక్షుడు పిల్లి రవివర్మ, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ గోవింద్, సమ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్దినేని అనంతరామయ్య మృతి తీరని లోటు



కామేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దినేని అనంతరామయ్య మృతి తీరని లోటని మాజీ మంత్రి రామ్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంసనద చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజజీ ఎమ్మెల్సీ పోటన్ల నాగేశ్వరరావు, జిల్లా



కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూంరి మహేంద్ర కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, మద్దినేని రమేష్‌బాబు గురువారం పేర్కొన్నారు. ఈ దశదినకర్మలో ఆయన పాల్గొని అనంతరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. అనంతరామయ్య కుమారుడు కాంగ్రెస్ నేత మద్దినేని నర్సింహారావును వాంరి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపిటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లకావత్ సునీత, మాజీ ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, నల్లమోతు వెంకటనర్సయ్య, నాయకులు నల్లమోతు రవి, నల్లమోతు రంగారావు, అంగడాల నరేష్, మాజీ జడ్పిటీసీ బానోత్ వెంకటప్రవీణ్ కుమార్ నాయక్, మాజీ



ఎంపీపీలు ఎం సరిరామ్ నాయక్, జే లక్ష్మణ్‌నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, డీ అనురాధ, బానోత్ నర్సింహానాయక్, నాగండన్ల జగ్గయ్య, గుగులోత్ గోపి, బోడ రాజేష్, గుండన్ల రమేష్, గండు సాగర్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, భూక్యా శ్రీరాములు, ఏ శివ తదితరులు పాల్గొన్నారు.



## జాస్తిపల్లి సీపీఎం కార్యదర్శిగా రాయల సత్యనారాయణ ఎన్నిక



కామేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ 6వ మహాసభ రాయల వెంకన్న అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ మహాసభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, బాదావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా రాయల సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సభలో ఉప్పతల వెంకన్న, వీరస్వామి, అంజయ్య, వీరభద్రం, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాసిత్‌నగర్ బంజర శాఖ మహాసభ కొండేటి గోపి అధ్యక్షతన నిర్వహించారు. శాఖ మహాసభలో నూతన కార్యదర్శిగా వినుకొండ నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ మహాసభలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, బాదావత్ శ్రీనివాస్, మేడ నాగేశ్వరరావు, వరికోళ్ళ లక్ష్మీనారాయణ, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట తొలి మహిళా ఉద్యమ స్పూర్తి చాకలి ఐలమ్మ



కామేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

నాటి తెలంగాణలో రజాకార్ల జమీందారులు చేస్తున్న అరాచకాలు ఆగడాలు చూసి సహించలేక వెట్టి చాకిరి నిర్మూలన కోసం, భూ పోరాటాలు నిర్వహించి దొరల దడీలు బద్దలు కొట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యేక చరిత్ర కలిగిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళల ఉద్యమ స్పూర్తి అని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం కొనియాడారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పలువురు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... 1940-47 మధ్య కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి నాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా వారికి సహకరించే జమీందారు విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి లాంటి దొరలకు వ్యతిరేకంగా తొలి భూ పోరాటాలు నిర్వహించిన వీర వనిత చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ చైతన్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, బానోతు నర్సింహానాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె ఫతే మహమ్మద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షు లు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షు లు పాడిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, ఆలోత్ మోహన్, బానోతు చింటూ, బద్దల శేఖర్, చల్ల నాగేశ్వరరావు, చింతల వెంకయ్య, పగిడిపల్లి రాములు, అంబడిపూడి సత్యం గుండ్ల చిరంజివి, రాయల నాగశంకర్, పాల్గొన్నారు.

### ఆశావర్కర్లను వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మొరంపల్లిబంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లను వేధిస్తూ నోటికి వచ్చినట్లు దూషించిన డా.హెచ్‌ఈవో, ఏఎన్‌ఎంలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశావర్కర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని ఆశా వర్కర్లందరూ విదులు బహిష్కరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు అడ్మినిస్ట్రేటివ్ అధికారి డా.బాలాజీ మొరంపల్లి బంజరప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద విధులు బహిష్కరించి ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల వద్దకు వచ్చారు. ధర్నాకు నాయకత్వం వహిస్తున్న సీఐటీయూ నాయకుల సమక్షంలో చర్చలు జరిపగా చర్యలు తీసుకునేంతవకు విదులకు హాజరు కాబోమని స్పష్టం చేశారు. దీంతో డీఎంఅండ్ హెచ్‌వోను సంప్రదించి బాధ్యులపై సోమవారం సాయంత్రం లోపు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.